REGD. NO. A 40

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 26-8-60

జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 32 ✻ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ✻ సంచిక 35

రేపు ఎన్నికలో మెజారిటీ రాకుంటే ముగ్గురు మంత్రులు వైదొలగవలసి వస్తుందా?

ఎన్నిక కమిటీ ఎన్నికలో తనను వ్యతిరేకించినందుకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారిని మంత్రివర్గంనుండి తొలగించారు. ఇప్పుడు మంత్రివర్గంలోనేవుండి నాయకునికి వ్యతిరేకంగా పనిజేస్తున్న శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, పి. వి. జి. రాజు, కొండా లక్ష్మణగారలుగూడా మంత్రివర్గంనుండి వైదొలగవలసి వస్తుందా? దీనికి సమాధానం రేపు ఎన్నికలో తేలే బలాబలాలనుబట్టి గాని చెప్పలేము. మంత్రివర్గ వ్యతిరేకులదే మెజారిటీ అయితే, వీరిని రాజీనామా యివ్వమని అడిగేసాహసం సంజీవయ్యకు వుండకుండా పోయినా పోవచ్చు. అయితే దేనికైనా యీ ముగ్గురు మంత్రులు సిద్ధమట!

బయట సంచలనమే బలాబలాలకు సూచనైతే-

విజయం మంత్రివర్గ వ్యతిరేక పక్షానిదే!

చెరి నాలుగుస్థానాలువస్తాయని, ఐదవది అనిశ్చితమనివూహ

—o—

వివాదం శ్రీ సుబ్బారెడ్డితో ప్రారంభమైనా, ఆ వర్గ నాయకత్వం బ్రహ్మానందరెడ్డి, రాజుకుపోయింది

ఆంధ్రలో కాంగ్రెసుకు, తద్వారా రాష్ట్రానికి మంచిరోజులున్నట్లులేదు. ఎన్నికలసంఘం ఎన్నిక వివాదంలో మద్రాసుముఖ్యమంత్రి శ్రీ కామరాజు చేసిన సామరస్యకృషి విఫలమైంది. ఇక 28 తేది ఎన్నికలో బలాబలాలు తేల్చుకోవడం తప్ప, యీ వివాద పరిష్కారానికి యితరమార్గమేమీ కనపడడంలేదు.

రేపటి ఎన్నికలో ఎవరికి ఎక్కువస్థానాలు వస్తాయి? అంటే ఎవరూ సమాధానం చెప్పలేకుండావున్నారు. బయట సంచలనాన్నిబట్టిచూస్తే మంత్రివర్గ వ్యతిరేకులవైపే మొగ్గువున్నట్లు కనపడుతుంది. కాని విషయజ్ఞులైనవారు చెరి నాలుగు స్థానాలులభిస్తాయని, ఐదవస్థానం ఎవరికిపోయేది చెప్పలేమనిఅంటున్నారు.

శ్రీ కామరాజు నాడార్ సామరస్యకృషి విఫలమగుటకు కారణం, మంత్రివర్గ వ్యతిరేకులకిగల ఆయిదు స్థానాలనూ యిచ్చుటకు మంత్రివర్గీయులు అంగీకరించక పోవడమే నంటున్నారు. ఐదుగాదు, నాలుగుస్థానాలు కూడా యిచ్చుటకు మంత్రివర్గీయులు అంగీకరించలేదు. మూడు స్థానాలు వారు కోరిన వారికిచ్చి, నాల్గవస్థానం తటస్థుడైన డాక్టరు చెలికాని గోపాలరెడ్డిగారి కివ్వగలమని మంత్రివర్గీయులు ఎదురు ప్రతిపాదన చేశారట. దానికి మంత్రివర్గ వ్యతిరేకులు సమ్మతించలేదు. నాడారుకృషి విఫలమైంది.

చెరి నాలుగుస్థానాలు తీసుకొని, ఐదవ స్థానం తటస్థుడైన శ్రీ గోపాలరెడ్డిగారికివ్వ ప్రతిపాదన జరిగివుంటే, అది న్యాయమైన పరిష్కారంగా వుండేది. కాని అది యెవరూ చేసినట్లు శ్రీ నాడార్ కూడ సూచించినట్లు లేదు.

అన్నిటికీ అవిశ్వాసాలే!

రేపు ఎన్నికలో తమకు మెజారిటీ లభించగలదని మంత్రివర్గ వ్యతిరేకులు చాల నమ్మకంగా వున్నారు. ఇందులో వీరు ఆశించినట్లు రాష్ట్రకాంగ్రెస్‌లో మెజారిటీలభిస్తే, వెంటనే రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షునిమీద, ఆ పిమ్మట మంత్రివర్గంమీద అవిశ్వాస ప్రతిపాదనలకు ప్రయత్నిస్తారు. రాష్ట్రకాంగ్రెస్‌లో బలముంటే అధ్యక్షులకు శ్రీ ఏ. సి., శాసనసభపార్టీలో మెజారిటీవుంటే నాయకత్వానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి పేరు అప్పుడే బయటకు వచ్చింది.

సుబ్బారెడ్డిగారి స్థానం

ఈ వివాదానికి మూల శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారిదేగాని, వారిని ముందుపెట్టుకొని, సంజీవరెడ్డిగారు సత్యనారాయణరాజు వర్గీయులమీద కక్షసాధింపుకు పూనుకున్నారు. అందువల్లనే యీ మంత్రివర్గ వ్యతిరేకోద్యమానికి శ్రీ సుబ్బారెడ్డిగారి నాయకత్వం వుండవలసి వుండగా, అది సుబ్బారెడ్డిగారిని మంత్రివర్గంనుండితొలగించడంలో భాగస్వామియైన బ్రహ్మానందరెడ్డిగారికి పోవడమేగాదు, నిలకడలేని పి. వి. జి. రాజుగారికున్న ప్రాధాన్యతకూడా నాడారు సామరస్యకృషి సందర్భంలో ఏ. సి. కి లేకుండా పోయింది. రాజీజరిగివుంటే, ఇదకు సుబ్బారెడ్డిగారికి సభ్యత్వం లేకుండా కూడా పోయేదేమోనన్నారు రాజకీయజ్ఞులు.

గోపాలరెడ్డిగారెటు?

గోపాలరెడ్డిగారి తత్వం తెలిసినవారు వారు ఏపక్షమూ వహిస్తారంటే నమ్మలేరు. కాని మంత్రివర్గ వ్యతిరేకులు గోపాలరెడ్డిగారు తమవైపు బలపరుస్తున్నారంటున్నారు. శ్రీ పిడతల రంగారెడ్డిగారి హయాంనుండి ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులకు పోటీగాని శ్రీ గోపాలరెడ్డి యీసభ్యత్వానికిమాత్రం పోటీకాకూడదా? అనేది ఒక ప్రశ్న. పోటీకైతే మాత్రం వారికి ఓటు సుబ్బారెడ్డిగారి వ్యాఖ్యప్రకారమేనని కొందరంటున్నారు. ఇదే గోపాలరెడ్డిగారి వైఖరి, వారి ఎన్నికకు సహాయకులకుకూడా యింకా పరిస్థితి తెలియదు.

బలాబలాలు

ఇరువర్గాలు వివిధ జిల్లాలలో తమకున్న బలాన్ని యీ క్రింది విధంగా చెప్తున్నవి. వీరి లెక్క ప్రకారం రాష్ట్రకాంగ్రెస్ సభ్యుల 302 కాదు, ఏ నాలుగు వందలో వుండవలసి వుంటుంది. వీరి అంచనాలనుబట్టి దాదాపు 80 మంది రెండుచోట్ల సభ్యులున్నారని అనుకోవలసి వుంటుంది. లేదా వీరి అంచనాల వెనుక ప్రచార వుద్దేశ్యం వుండాలి. అందువల్ల వీటిని యథార్థంగా తీసుకోలేము. ఒక్కొక్క జిల్లాలో సభ్యులసంఖ్య ఇరువర్గాల అంచనాలు దిగువ యిస్తున్నాము.

—రెండవ 12.వ పేజీలో

ఒకసారి కట్టిచూడండి



రాయవరపు శంకరయ్య అండ్ సన్సు

CLOTH MERCHANTS

ట్రంకురోడ్డు టెలిఫోన్ : 138 నెల్లూరు

RATES ARE FIXED

జమీందారైతు

శ్రీ శార్వరి, భాద్రపద శుద్ధ చవితి
26-8-1960 - శుక్రవారం

క్షామం

అంధ్రరాష్ట్రం నలుదిశలు ప్రమాదసూచనలు ప్రతిధ్వనిస్తున్నవి.

ప్రమాదకర స్థాయికి నెల్లూరు రాయలసీమ గాదు; జలసమృద్ధమై, బంగారు పంటలు పండే కృష్ణ గోదావరి డెల్టాలు; విశాఖ మంచలాలు; నెల్లూరుజిల్లా—అన్నీ భయంకరమైన కాటక ముఖంలో వున్నవంటే, పరిస్థితి ఎంత అందోళనకరమో అర్థమవుతుంది.

ఏ జిల్లానుండిపుట్టినా యిలాంటి ప్రమాదవార్తలే వినిపిస్తున్నవి. రాష్ట్రంలో వర్షంలేదు. మెట్టప్రాంతాలలో వేసినపైరు ఎండిపోవడమేగాక, తిండిగింజలకు, పశుగ్రాసానికి, త్రాగు త్రాగు నీటికిగూడా కరవై, పలుచోట్ల ప్రారంభమైనవి. నమ్మకమైన జలాధారంగలకృష్ణ, గోదావరిజిల్లాలలో కాలువలలో చుక్కనీరు లేక పంటపొలాలు బీటలువారుతున్నవి. పెన్నడెల్టాక్రింద పాతికభాగానికి తక్కువ సాగుకాగా, సాగైనది గూడా ఎండిపోయి, మున్ముందు నీరు వచ్చినా నారులేని విషమస్థితి కనబడుతున్నది. వెన్నుదీసిన తెల్లకేసరి ఎండిపోతున్నది, తుంగభద్ర దిగువకాలువక్రింద పరిస్థితి అవిధంగానే వున్నదని అజిల్లా పరిషత్తు అధ్యక్షుని ప్రకటనవల్ల తెలుస్తున్నది. దీనినిబట్టి రాష్ట్రవ్యాపితంగా ప్రమాదభయంకరంగా వుండేట్లున్నది. మరొక వారం పదిరోజులు వర్షం లేకుంటే, తిండి విషయం ఏమైనా, త్రాగునీరు నీరు లేక ప్రజలు అల్లాడవలసిన దుర్భరస్థితి కలిగేట్లున్నది. అంధ్రప్రభుత్వం అన్నిజిల్లాలోని వాస్తవిక పరిస్థితులను — ఎలాంటి విలంబ సంలేకుండా — తెలుసుకొని, కఱవురాక్షసి బారినుండి రాష్ట్రప్రజలు బయటబడుటకు ఎలాంటిచర్యలు అవసరమో వాటికితక్షణం గడంగవలెను. ఎచ్చటైలేమంచినీటికిగూడా బాధపడుతున్నారో, అలాంటిచోట తగిన ఏర్పాట్లుచేయడం; పనులు కల్పించి, చౌక ధాన్యం డిపోలుపెట్టి ఆకలిబాధ మాన్పి, వలసలు నిరోధించడం; మనరాష్ట్రంలో వున్న ధాన్యంనిల్వలు యితర రాష్ట్రాలకు పోకుండా చర్యలు తీసుకోవడం — వెన్వెంటనే జరుగవలసివున్నది. పరిస్థితి విషమించిన తర్వాత సహాయ కార్యక్రమాని కుపక్రమించి ప్రయోజనముండదు.

నెల్లూరుజిల్లాకు సంబంధించి, పెన్న డెల్టాక్రింద పరిస్థితి యీవిధంగాగలదు. ప్రతిసంవత్సరమూ, దాదాపు యిదేవిధంగా వుంటున్నది. పెన్న ఆధారపడి బ్రతుకులేని పరిస్థితి ఏనాడో ఏర్పడినది. ప్రవాహం తగ్గిపోయింది. సకాలంలో వర్షాలు కురియడం ఏదెటికి అరుదైపోతున్నది. అందువల్లనే యీసంవత్సరం నెల్లూరు అనకట్టక్రింద కాల్వలద్వారా నేరుగాపారే ప్రదేశమేగాక, కనిగిరి—సర్వేపల్లి రిజర్వాయరు, నెల్లూరు చెరువు క్రింద గూడా పొగపం నీరులేకుండాపోయింది.

వార్తలు - వ్యాఖ్యానాలు

ఢిల్లీ సంప్రదింపులు

వారంరోజులుగా ఢిల్లీలో యిండియా నైజా అధికారులమధ్య పరిష్కారం వివాదాంశాలనుగురించి అతిరహస్యంగా సంప్రదింపులు జరుగుతున్నది. పెప్రూ — నాఎఫ్ నైజా సంప్రతింపులు విఫలమైన తర్వాత, నైజా రాజధాని పెకింగ్‌లో ఉభయుదేశాల ప్రతినిధులు, అధికారుల స్థాయిలో, ముఖ్యంగా వ్యూహం జరిపాయి. ఆ చర్చలలో వచ్చిన యిష్యులు భారతదేశాధిపతి ఢిల్లీలో కూడ పాల్గొన్నారు. ఇంతకూ పెకింగులో కొంతవరకు సంప్రతింపులు జరిగినప్పటికీ, భారం ప్రధానమంత్రి చెప్పవలసి వుంటుంది. ఈ సంప్రదింపులకు అజెండాను (వ్యవహారాంశాలను) రూపొందించుకోడానికే నైజా ప్రభుత్వం వరివారాలకాలం తీసుకున్నది. రెండు వారాలు జరిగిన చర్చలలో అజెండాలోని ఒక్క అంశాన్నికూడ నైజా అధికారులు పూర్తిగా చర్చించలేదు. పెకింగ్ చర్చలు ఢిల్లీనిబట్టి, నైజాకాశ్మీరుమీదుగాని వున్న భారత భూభాగమునుండి నైజాసైన్యం వెనక్కు రప్పించాలని అభిప్రాయం పెకింగ్ ప్రభుత్వానికి కనుక్కుని మన అధికారవ్యాపారం నిర్ణయించింది. నిజంగా నైజా వుద్దేశ్యంకూడ అదే. కాశ్మీరమించిన పశ్చిమాంశాలను కూడా స్థిరపరచుకోడానికే నైజావారు సంప్రదింపులు సాగిస్తున్నారని స్పష్టమౌతున్నది. పరిష్కారం వివాదంగురించి అక్సాయ్ ముఖ్యాంశాలమీద భారత — నైజా ప్రధానులమధ్యనే చేదాభిప్రాయాలున్నప్పుడు, అధికారుల చర్చలలా, సంప్రదింపులు నిష్ప్రయోజనం, కాలహరణం, దుర్వ్యయమే కాగా పెకింగ్ ప్రభుత్వంతో యీ నిరుపయోగమైన సంప్రదింపులు కట్టిపెట్టి, నైజా ఆక్రమించుకున్న మనభూమినుంటిటినీ తిరిగి స్వాధీనం చేసుకోడానికి గట్టిప్రయత్నం జరపడం తక్షణావసరం.

పాకైబ్యాంకు

కేంద్రరాష్ట్రంలోని బ్యాంకులలో పెద్ద బ్యాంకింగ్ సంస్థ పాకై సెంట్రల్ బ్యాంకు. 33 ఏళ్ళనాటి యీబ్యాంకు దివాలాతీయడంతో దానిని రద్దుచేయవలసినదిగా కేంద్రప్రభుత్వ ప్రత్యేకాజ్ఞ వెలువడింది. అంతమొదట పాకైబ్యాంకు వ్యవహారం దేశంలో అలజడిలిగించింది. పాకైబ్యాంకు రద్దునుగురించి కేరళ మంత్రివర్గమూ, గవర్నర్ గిరి విశేషశ్రద్ధ కనబరచడం, పార్లమెంటు కాంగ్రెసుపక్షంలో గూడ యీబ్యాంకు వ్యవహారం ఒక ముఖ్యచర్చనీయాంశం కావడాన్నిబట్టి, యీ బ్యాంకుకు, రాజకీయాలకు కొంత సంబంధం వున్నట్లు స్పష్టమౌతున్నది. పాకైబ్యాంకు మూసివేతవల్ల చాలమంది చిన్నచిన్న డిపాజిటర్లు దెబ్బతిన్నారు. ముఖ్యంగా మళయాళీలు యొక్కటిమించి దాచుకున్నడబ్బు అంతా పోయింది. ఇందువల్ల మధ్యతరగతి, విరసులుంకాలెన్నో కరగడ్లు పాకైవి. వ్యాపారసంస్థలుకూడా దెబ్బతిన్నవి. ఫలితంగా కోచనీయమైన పరిస్థితులు దీనిలో బ్యాంకులకట్టడ్రాబల్యం పూర్తిగా పడిపోయింది. పాకైబ్యాంకు వ్యవహారాలు 1951 నుండి అవుంక్పైకరంగా వున్నవనీ, 1956-57 లో యీబ్యాంకు పరిస్థితి మరీ అధ్వాన్నమైందని పార్లమెంటులో ఆర్థికమంత్రిగారే ఒప్పుకున్నారు. ఆ పరిస్థితి తెలిసికూడా, ప్రభుత్వము యీమధ్యకాలంలో మూడు యీబ్యాంకు వ్యవహారాలు పరిశీలించడానికి ఒక ముఖ్యాధికారిని నియమించడం వల్లనే ఈ ఆలస్యం జరిగిందని ప్రభుత్వం చెప్పుకుంటున్నది. ఈ బ్యాంకును సంబంధించి ఆసలు రహస్యం మొలుస్తున్నది. 1950 నుండి రాజకీయపార్టీలకు, ఆ పార్టీల నాయకులకు యీ బ్యాంకు అప్పులిస్తూవచ్చింది. ఈబ్యాంకు ఖాతాదారులలో ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యులు కొందరు, ఈ బ్యాంకు ఆర్థికపరిస్థితి అంతా తెలిసినవారు, ఈ బ్యాంకు ఎప్పుడు మూతపడుతుందో ముందుగానే తెలిసినవారు, తమ డబ్బు ముందుగానే తీసుకున్నారు. ఆ విషయాలు ఆర్థికమంత్రి ఒప్పుకున్నారు. ఈ బ

నెల్లూరుజిల్లాలో భయంకర క్షామ దృశ్యాలు

డెల్టాలో నాట్లు పూర్తిగాలేదు; వేసినవి ఎండిపోతున్నవి

ఉత్తరమెట్టతాలూకాలలో త్రాగునీటికిగూడా కఱవు:

గ్రాసంలేక పశువుల క్షోభ: ప్రజల వలస

నెల్లూరుజిల్లా కోవూరు—నెల్లూరు డెల్టాతో సహా క్షామ ప్రమాదంలో వున్నది. డెల్టాలో అధికభాగం నాట్లు జరుగలేదు; వేసినవి ఎండిపోతున్నవి. నారు ముదిరి పోవడమేగాదు, కాపాడుకోవడం సాధ్యపడుతుందా అనే సందేహం కలుగుతున్నది. వెన్నుదీసిన తెల్లకేసరి ఎండిపోతున్నది. కనిగిరి, సర్వేపల్లి రిజర్వాయర్లలోగాని, పెన్నలోగాని చుక్కనీరులేదు. వారంలోగా వర్షంలేకున్నా, నీరురాకున్నా డెల్టాకూడా భయంకర క్షామానికి గురిగాక తప్పదు.

మెట్టతాలూకాలలో పరిస్థితి మరీ దుర్భరంగా వున్నది. పైర్లసలే శూన్యమైనవి. త్రాగుటకు నీరులేక అల్లాడుతున్నారు. పశువులకు గ్రాసంలేదు. సన్న జనానికి పనులులేవు. ఉదయగిరి, కనిగిరి వగైరా ప్రాంతాలనుండి ప్రజలు వలస పోతున్నట్లు వార్తలు వస్తున్నవి.

నెల్లూరుజిల్లాలో సరాసరి ఏటా వర్షపాతం 15–30 అంగుళాలు వుంటున్నది. ఇందులో అత్యధిక భాగం మూడింట రెండువంతులు ఈశాన్య ఋతుపవన కాలంలో వర్షం కురుస్తుంది. గత సంవత్సరమంతటికీ కలిసి 25½ అంగుళాలవర్షం కురిస్తే, యీ సంవత్సరం జనవరినుండి జూలై ఆఖరుకు 8 అంగుళాలు లోపుగానే వర్షంకురిసింది. రెండు నెలలుగా వర్షం బొత్తుగా కురవనందున జిల్లా అంతటా తీవ్రపరిస్థితి ఏర్పడింది. వర్షాకాలం సమీపిస్తున్న యీ రోజుల్లో రోహిణీ కార్తెలోవలె ఎండలు కాస్తున్నవి.

జిల్లాలో ప్రధానమైన నీటివనరు పెన్నానది జూలైలో కొద్దిగా ప్రవహించిందికాని రెండు నెలలనుండీ మళ్లీ ఏటికి నీరురాలేదు. స్వర్ణముఖి, కాళంగి, మన్నేరు నదులకు యీ సంవత్సరం నీరు అసలు రాలేదు.

జిల్లా అంతటా అనావృష్టి

ఇటు వర్షాభావంవలన, అటు ఏటికి నీరు రానందున జిల్లాలో అత్యధిక భాగం సాగుబడి కాలేదు. జూలై మాసంలోపోసిన నారు ముదిరి, ఎదిగి, తెగుళ్ళుపట్టి మలమల మాడిపోతున్నది. ఏదో కొద్దిగా వేసిన పైర్లన్నీ నీటివసతిలేక యెండిపోతున్నవి. రైతులు దిక్కుతోచక భయాక్రాంతులైపోతున్నారు. ఒక్క చెరువులోకూడ చుక్కనీరులేదు. బావుల్లోకూడ నీరు యింకిపోయి, జిల్లాఅంతటా తీవ్రమైన నీటికొద్దడియేర్పడింది. త్రాగుటకు మంచినీరులేక ప్రజలు బాధపడుతున్నారు. మునిసిపల్ మంచినీటిసరఫరా స్కీమువున్న నెల్లూరు పట్టణంలోసైతం, పట్టణం కొన్ని ప్రాంతాలలో, ఎగ్స్‌టెన్షన్లలో నెల్లూరు నగరవాసులు రాత్రింబవళ్ళు కొళాయిలవద్ద పడిగాపులు కాస్తున్నారంటే మంచినీటికొద్దడి యెంత తీవ్రంగావుందో వూహించుకోవచ్చు.

తొమ్మిదేండ్లక్రితం వర్షాభావం యేర్పడి, దుస్థితి యేర్పడిందికాని యింతటి దుర్భిక్షం నెల్లూరుజిల్లాలో గత యిరవై ఏండ్లుగా ఎన్నడూ లేదని అంటున్నారు.

జిల్లాలో సాగుబడి

నెల్లూరుజిల్లా వరిపంటకు పెట్టింది పేరు. నెల్లూరు మొలగొలుకులబియ్యమంటే దేశమంతటా పేరుప్రఖ్యాతులు, ప్రత్యేకత ఏర్పడి వుంది. నెల్లూరుజిల్లాలో మొత్తం 6,89,500 యెకరాలు సాగుబడి అవుతున్నవి. అందులో 4,82,140 యెకరాలలో వరిపైర్లు పండించబడుతున్నవి. ఇవి యెక్కువగా సారవంతమైన డెల్టాప్రాంతంలో నదీజలాలవలన, చెరువులక్రింద, కొంత బావులక్రింద, కొంత వర్షాధారంమీద వరిపంటలు పండించబడుతున్నవి. డెల్టాప్రాంతంలో మొలగొలుకు, వర్షాధారం చెరువులక్రింద కేసరి, ఈశ్వర్లు, ఎ. డి. టి. 3 రకం స్వల్పవ్యవధి పంటలు పండించేది నెల్లూరుజిల్లాలో ఆచారంగా వుంటున్నది. పోగా మిగిలిన 2 లక్షల చిల్లర ఎకరాలలో రాగి, సజ్జ, జొన్న, ఆముదాలు, కొర్ర, ఆరుక, ప్రత్తివంటి మెట్టపైర్లు, నాన్ డెల్టాప్రాంతాలలో పండించబడుతున్నవి.

నదీజలాలక్రింద సాగు

నెల్లూరు కోవూరు తాలూకాలలో డెల్టా క్రింద షుమారు 2 లక్షల ఎకరాలు; స్వర్ణముఖి, కాళంగి నదుల ఏటికాల్వలక్రింద

—కొరవ 7 వ పేజీలో

మిడిల్‌స్కూలు హెడ్మాస్టరు: గూడూరు కౌన్సిల్‌లో రభస!

:x:

ఛేర్మెన్ ఆమోదంతో జరిగిన కమీషనర్ చర్యకు అభిశంసన

శ్రీ పి. సిద్ధయ్యనాయుడు గారు ఛేర్మన్‌గా వుండగా కౌన్సిల్ తీర్మానానుసారం తొలగించబడిన మిడిల్‌స్కూలు హెడ్మాస్టరు శ్రీ యం. నారాయణరావును, తిరిగి కమీషనర్ తిరుగా వుద్యోగంలో నియమించడం గూడూరు మున్సిపల్ కౌన్సిలులో తీవ్ర వ్యతిరేకతకు గురియైనది.

వైస్‌ఛేర్మన్ శ్రీ సిద్దారెడ్డి వెంకటరామరెడ్డిగారి నోటీసుపై 23 తేదీ ఏర్పాటు చేయబడిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో యీ విషయమై మూడుగంటలసేపు వుద్రేకపూరితంగా చర్చలుజరిగి, ఏ పరిస్థితుల్లో నారాయణరావుగారిని తిరుగా నియమించవలసి వచ్చిందో కమీషనర్ వివరించినా, ఈ పరిస్థితుల్లో కమీషనర్ అంతకంటే భిన్నంగాచేసే వీలులేదని ఛేర్మన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డిగారు కమీషనర్ చర్యను సమర్థించినా, కౌన్సిల్ సభ్యులు వాటిని పెడచెవినబెట్టి, నారాయణరావును తిరుగా వుద్యోగంలో నియమిస్తూ కమీషనర్ చేసిన వుత్తరువును రద్దుచేయవలసిందని, ఈ చర్యకు బాధ్యులైనవారిమీద తగినచర్య తీసుకోవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

వెంకటరామరెడ్డి వర్గంవారు తెచ్చిన యీ తీర్మానానికి వ్యతిరేకులెవ్వరూలేరు గాని, వారు ఓటింగ్ కోరినందున, తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. ఒక్క శ్రీమతి యస్. శారదాంబాళ్ మాత్రం తన వ్యతిరేకాభిప్రాయాన్ని నమోదు చేసింది.

గత సంవత్సరారంభంనుండివున్న యీ హెడ్మాస్టరు వివాదంలో, ప్రస్తుత కమీషనరు తీసుకున్న చర్య సక్రమమైనదని, దీనికి సంబంధించిన వివరాలు పరిశీలిస్తే అంగీకరించక తప్పదుగాని, కౌన్సిలు సభ్యులెవ్వరూ యీ శ్రమతీసుకున్నట్లులేదు. ఇది కమీషనర్ చేసిన అక్రమచర్యగా వారు భావించడానికి; కమీషనర్ ఉత్తర్వుకు తన బాధ్యతా వున్న

—కొరవ 10 వ పేజీలో

క్షామవార్తలు వ్రాయండి

మీ మీ గ్రామాలలో పంటలస్థితి, త్రాగు నీటియిబ్బంది, పశుగ్రాసం, పని పాటలు మున్నగు విషయాలకు సంబంధించిన వార్తలను వ్రాయండి.

నెల్లూరు, కోవూరు తాలూకాలలోని గ్రామాలలో యిప్పటికి ఎంత విస్తీర్ణంలో పైరుపెట్టింది, వేసిన పైరుస్థితి, నారు స్థితి మున్నగు వివరాలుగూడా వ్రాసిన ప్రకటించి ప్రభుత్వదృష్టికి తీసుకరాగలము.

వార్తలు అతిశయోక్తులతో కాకుండా, యదార్థమైనవిగా వుండవలెను.

—సం. జ. రై.

స్థాపితం : 1906. హెడ్డాఫీస్ : ఉడిపి (సౌత్‌ఇండియా)

The Canara Banking Corporation Ltd.,

ది కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్

లిమిటెడ్.

(షెడ్యూల్డు బ్యాంకు)

★★★ ప్రకటన ★★★

ఆంధ్రప్రదేశ్‌లో మా 9-వ బ్రాంచి,

మరియు మా బ్రాంచిలన్నింటిలో 57-వది

నంద్యాల—(కర్నూలుజిల్లా) యం. హెచ్. రోడ్డు నెం 138 రు గృహంలో

1960 ఆగస్టు 20 తేది శనివారం ప్రారంభించబడినది.

★ ★ ★ ★ ★ ★

1960 ఆగస్టు 29 తేది సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో

మరి రెండు బ్రాంచిలు ప్రారంభించబడగలవు!

చీరాల — (గుంటూరుజిల్లా)

తాడిపత్రి — (అనంతపురంజిల్లా)

ఆంధ్రప్రదేశ్‌లో పై రెండు ప్రదేశాలకుతోడు మైసూరు రాష్ట్రములో మాళేశ్వరం (బెంగుళూరు సిటీ) వద్ద కూడా మా బ్యాంకు బ్రాంచిని ప్రారంభించబోతున్నాము.

రాష్ట్రమంతటా క్షామదేవత తొంగిచూపు!

ఇతర జిల్లాలు

వివిధప్రాంతాల పరిస్థితి

ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు లేనందున ఆంధ్రప్రదేశ్ అంతటా క్షామదేవత తొంగిచూస్తున్నది. ఎనిమిదేళ్లక్రితం సంభవించిన దుర్భరక్షామం తిరుగా యీ ఏడు దాపురిస్తుందా అనే భయాందోళనలు రాయలసీమలో కనబడుతుండగా, పెట్టినపైర్లు ఎండిపోతూ కోస్తా డెల్టాప్రాంతాలవారు ఆందోళన చెందుతున్నారు. ఈ సంవత్సరం డెల్టా, నాన్‌డెల్టా అనే తేడాలేకుండా దుర్భిక్షం ఏర్పడే సూచనలు స్పష్టంగా కన్పిస్తున్నవి. వివిధప్రాంతాల క్షామ పరిస్థితులను దిగువ సమీక్షిస్తున్నాము.

మనరాష్ట్రంలోని అనేక జిల్లాలనుండి చేరుతున్న వార్తలు, ఆయా ప్రాంతాలలో క్షామపరిస్థితులేర్పడినట్లు తెలియజేస్తున్నవి. ఈ విపరీతపరిస్థితికి అనావృష్టే కారణం. విశాఖజిల్లా అంతటా క్షామప్రమాదం యేర్పడింది. అనంతపురం, కడప, చిత్తూరు, గుంటూరు, కృష్ణ, నెల్లూరుజిల్లాలలోకూడ క్షామపరిస్థితులేర్పడివున్నవి.

ఎనిమిదేండ్లక్రితం రాయలసీమలో యేర్పడిన ఘోరకాటకం మళ్లీ యీఏడు రాయలసీమ అంతటా తాండవిస్తున్నట్లు మాజీమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు హెచ్చరికచేస్తున్నారు. రాయలసీమలో యిప్పటికి రెండు అంగుళాలకుమించి వర్షం పడలేదనీ, అసలు వర్షపుచినుకు చూడనిప్రాంతాలుకూడ అనేకమున్నవనీ, పైర్లన్నీ పూర్తిగా యెండిపోయినవనీ, బావులలో నీరు యింకిపోయినందువల్ల చాలగ్రామాలలో మంచినీటికోసం ప్రజలు అగచాట్లు పడుతున్నారనీ, పశుగ్రాసంలేక పశువులు కల్యావశిష్టమైపోతున్నవనీ, రాయలసీమ దుర్భిక్షతీవ్రత యెంతటిదో శ్రీ తిమ్మారెడ్డి ప్రకటన స్పష్టంచేస్తున్నది.

చిత్తూరుజిల్లా పరిస్థితులు చాల దుర్భరంగా వున్నట్లు ఆ జిల్లా కాంగ్రెసు నాయకులు చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది. చిత్తూరుజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఏ. బలరామరెడ్డి, జిల్లా కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు శ్రీ కె. ఆదికేశవులునాయుడు, రాష్ట్ర కాంగ్రెస్‌సంఘం వుపాధ్యక్షులు శ్రీ యస్. పి. చెంగల్వరాయనాయుడు, తిరుపతి దేవస్థానంబోర్డు అధ్యక్షులు శ్రీ ఆర్. నాదమునిరెడ్డి ప్రభృతులు జిల్లాలో పర్యటించివచ్చారు. పర్యటన అనంతరం వీరుచేసిన ప్రకటనలో, జిల్లాలో సకాలానికి వర్షాలు కురవనందున పెట్టిన పైర్లు యెండిపోయినవనీ, కొన్ని ప్రాంతాలలో విత్తనాలుకూడ చల్లలేదనీ, మంచినీటి బావులు యింకిపోయి, ప్రజలు కటకట పడుతున్నారనీ, వేసిన రాగి, జొన్న, సెనగ, వరి, చెరుకుపంట మాడిపోయినవనీ, రైతులు నిస్సహాయస్థితిలో వున్నారనీ, వ్యవసాయకూలీలకు పనిలేక, వారిస్థితి శోచనీయంగావుందనీ, కార్మికులు వలసలు ప్రారంభించే ప్రమాదంవుందని వివరించారు. జిల్లాలోని వివిధప్రాంతాలలో పర్యటించిన చిత్తూరుజిల్లా కలెక్టరు అధికారులుకూడ పై నాయకుల ప్రకటనతో ఏకీభవిస్తున్నారు.

అనంతపురంజిల్లా పరిస్థితులు మరీ ఘోరంగావున్నట్లు, భయంకరక్షామం ఏర్పడినట్లు ఆ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. చిదంబరరెడ్డి ప్రకటనవల్ల తెలుస్తున్నది. గత మూడేళ్లుగా సకాలంలో వర్షాలు లేనందున అనంతపురంజిల్లా పరిస్థితి మరీ దుర్భరమైందనీ, పైర్లన్నీ పూర్తిగా యెండిపోయినవనీ, యిప్పుడు వర్షంవచ్చినా యెండిపోయిన పైర్లగురించి ఆశలేదనీ, యెండిపోయిన పైర్లకేసి గాలికి అల్లాడుతున్న ప్రజలనుచూస్తే క్షామదేవత వికటాట్టహాసం చేస్తున్నట్లు తేలుతున్నదనీ, పెద్దరైతుల యిండ్లలోని పాతర్లలో పిల్లి లేవనిపరిస్థితి యేర్పడివుండగా చిన్నరైతుల, వ్యవసాయకూలీల కడగండ్లు వర్ణనాతీతమనీ, గ్రామాలలో ధాన్యంలేదనీ, ప్రజలు కొనవూపిరితోవుంటూ, భయపడిపోతున్నారనీ, పశువులు మేతలేక చనిపోతున్నవనిచెప్తూ, కరువునివారణపనులు ప్రారంభించి, యీ భయంకరక్షామంనుండి ప్రజలను కాపాడకపోతే, ఆకలిచావులు తప్పేట్లులేదని హెచ్చరికచేశారు.

విశాఖజిల్లా అంతటా క్షామ ప్రమాదం ఏర్పడినట్లుకూడ వార్తలు తెలియజేస్తున్నవి. ఈ సంవత్సరం ఈశాన్య ఋతుపవనాలు పూర్తిగా విఫలమైనందున అనావృష్టిమూలంగా కరువుప్రమాదం ఏర్పడింది. వర్షంమీద ఆధారపడిన జిల్లాలోని 5 వేల మైనర్ యిరిగేషన్ వనరులు, 800 మేజర్ యిరిగేషన్ వనరులు పూర్తిగా ఎండిపోయాయనీ, 5 వేల ఎకరాలలో నారుమళ్లు పనికిరాకుండా పోయాయనీ తెలుస్తున్నది. మెట్టపైర్లుకూడ ఎండిపోయినవట. విశాఖపట్నం జిల్లాలో యింతవరకు వర్షాలు లేవనీ, పంటలు ఎండిపోతున్నవనీ, క్షామం ఏర్పడినట్లు, విశాఖజిల్లా స్వతంత్రపార్టీ తీర్మానం స్పష్టంచేస్తున్నది. జిల్లాలో కరువు పరిస్థితులేర్పడినట్లు, రైతులలో నిరాశా నిస్పృహలేర్పడివున్నట్లు, జిల్లాను కరువుప్రాంతంగా ప్రకటించాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ మిత్యాల సూర్యనారాయణ ప్రకటించారు. క్షామపరిస్థితుల మూలంగా జీవనోపాధికోసం గ్రామాలవారు బస్తీలకు వలసపడుతున్నారనీ; అప్పుడే విజయనగరం, విశాఖపట్టణం, చిట్టివలస ప్రాంతాలలో జనసమ్మర్దం ఎక్కువైందనీ, దీనితో బియ్యంధర బస్తాకు నాల్గు రూపాయలు పెరిగిందని తెలుస్తున్నది.

ఈ ఏడు కరువుకాటకు, రాయలసీమనే గాకుండా కోస్తా జిల్లాలనుకూడ పట్టిపీడిస్తున్నది. కృష్ణా, గుంటూరుజిల్లాలలోకూడా సకాలంలో వర్షాలులేక దుర్భిక్షసూచనలు

—కొరవ 12 వ పేజీలో

బియ్యం ఎగుమతి తక్షణం ఆపాలె!

రాష్ట్రంలో వర్షాభావంవల్ల ఏర్పడుతున్న క్షామపరిస్థితుల దృష్ట్యా, దక్షిణమండలంలోని యితర రాష్ట్రాలకు ఆంధ్ర బియ్యం ఎగుమతి చేయడాన్ని ఆపవలసిందిగా కేంద్రాన్ని కోరినట్లు వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రకటించారు. ఇది తక్షణం జరుగవలసిన చర్య!

వసతులుచాలక తిరుపతి యాత్రికుల దురవస్థ

:x:

'క్యూ' లలో పడిగాపులుకాచి కలిగే కాళ్లనొప్పితో స్వామి ధ్యానం సన్నగిల్లుతున్నది!


తిరుపతిలో సౌకర్యాలు పెరిగేకొలదీ, వాటికిమించి యాత్రికులసంఖ్యకూడ పెరుగుతున్నది. సత్రాలు ఎక్కువయినాయి, బస్సులు యెక్కువయినాయి, భోజనాది సౌకర్యాలు యెక్కువయినాయి— కాని ఏమిలాభం? ఈ పెరిగిన సౌకర్యాలకు కొన్నిరెట్లు యాత్రికుల దురవస్థకూడా పెరిగింది.

దిగువతిరుపతిలో యిదివరలో ఒకేసత్రం వుండగాకూడా యీనాటిరద్దీ చూడలేదు. పాతసత్రంగాక, కొత్తగా రెండువందల రూములతో బ్రహ్మాండమైనసత్రం మరొకటి వెలసినా, మూడిమోతను సందులేకుండా యాత్రికులతో కిటకిటలాడిపోతున్నవి. రూములు, వరండాలేగాదు, మరుగుకాలువలు, మరుగుదొడ్లుకూడా యాత్రికులు విశ్రమించుటకు వుపయోగింపబడుతున్నవంటే అతిశయోక్తిగా వుండవచ్చుగాని, అందులో అవాస్తవికమైన విషయం లేశమైనాలేదు. స్వామి దర్శనార్థం వందలమైళ్లనుండి వచ్చే భక్తులదురవస్థ అట్లావున్నది.

దేవాలయ పాలనాధికార్లు సౌకర్యాలు కల్పించక యాత్రికులు యిట్లా అగచాట్లపాలౌతున్నారని ఆరోపించలేము. కాని యాత్రికులసంఖ్యకు తగినట్లుగా వసతులు, సౌకర్యాలు పెరగడంలేదనేది — యాత్రికులు పడుతున్న బాధలు చూచినవారెవరైనా భావించకతప్పదు. రూములు కేటాయించడంలో ఒక నిర్ణీతపద్ధతి అనుసరింపబడుతున్నట్లులేదు. ముందువెనుకలు పాటింపబడుతున్నట్లులేదు. లంచం పుచ్చుకుంటున్నారని చెప్పడం అన్యాయంగా వుంటుందిగాని (కేసు చూడలేదు కాబట్టి) ముఖప్రీతి మాత్రం జరుగుతున్నది. ఎన్నిగంటలముందు రూముకు దరఖాస్తు పెట్టుకున్నా, ఖాళీ ఐన సమయానికి అక్కడనుండి అది గమనించి, ఆ గుమాస్తాను వూపిరిసల్పకుండా పట్టుకుంటేనే రూములభిస్తుంది, లేకుంటేలేదు. దేవాలయానికి గంటలపర్యంతరం (ఈ [illegible] నాలుగుగంటలసేపు నిలువుకాళ్లవు చేశాం). [illegible] తీస్తున్నా, ఆసీనుండి [illegible] తప్పడంలేదు.

అదిగాక, ఎగువ తిరుపతిలో [illegible]

—కొరవ 12 వ పేజీలో



ఆయుర్వేదౌషధములు.
శాస్త్రీయముగాను, నమ్మకముగాను తయారుచేయు సంస్థ.
వెంకటేశ్వర ఆయుర్వేదనిలయం
బ్రాంచి: ట్రంకురోడ్డు—నెల్లూరు; ఏజెన్సీ: పోస్టాఫీసురోడ్డు—గూడూరు



రాజకీయాలతో సంబంధంగల సంఘాలలో ఉపాధ్యాయులు చేరరాదు

—— 0 ——

కందుకూరు సభలో పరిషత్తు అధ్యక్షుని ఉద్బోధ

కందుకూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయ పరిషత్ మహాసభ 14 తేది కందుకూరులో జయప్రదంగా జరిగింది. మహాసభకు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ నల్లమోతు చెంచురామానాయుడు గారు అధ్యక్షత వహించగా, పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునంగారు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ బి. శ్రీనివాసరావుగారు పతాకోత్సవం జరుపగా, శ్రీ మారకరాజా కోటయ్యగారు సభ్యులకు స్వాగతమిస్తూ, పాఠశాలల సంఖ్య తగ్గించియైనా ఉపాధ్యాయులకు జీతాలెక్కువ చేయాలని, పిల్లలహాజరు బాధ్యత ఉపాధ్యాయులనుండి తొలగించి పంచాయితీ సమితి చెందిన అధికార్లకు అప్పగించవలెనని సూచించారు. శ్రీ పి. మల్లికార్జునంగారు సభను ప్రారంభిస్తూ, కేవలం జీతంకొరకు గాక పవిత్రమైనపని చేస్తున్నామనే తలంపుతో ఉపాధ్యాయులు తమ బాధ్యతలు నిర్వర్తించవలెనని, పంచవర్ష ప్రణాళికల విజయానికి వారు తోడ్పడవలెనని ఉద్బోధించారు. సభాధ్యక్షులు శ్రీ చెంచురామానాయుడు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యిస్తున్న జీతాలు వారికి చాలవని, కాని కొంతకాలం ఓపికతో వారు సంతృప్తి చెంది, విద్యార్థులకు విద్యాబుద్ధులు చక్కగా గరపాలని, గ్రామ కక్షలలో ఉపాధ్యాయులు జోక్యం కల్గించుకోకూడదని, మూడవ పంచవర్ష ప్రణాళిక విజయానికి కృషిచేయవలెనని ఉద్ఘాటించారు. శ్రీ శేషగిరిరావు కార్యదర్శినివేదిక చదివి సమర్పించారు. రాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ డి. సనత్కుమారశర్మ గారు ప్రస్తుత విద్యావిధానాన్నిగూర్చి ఉపన్యసించారు.

మధ్యాహ్నం శ్రీ సనత్కుమారశర్మ గారి అధ్యక్షతన ప్రతినిధుల సమావేశం జరిగింది. శ్రీ బి. వి. నరసింహంనాయుడు గారు ప్రారంభోపన్యాసం గావించారు.

సాయంకాలం తిరిగా శ్రీ చెంచురామానాయుడు గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. కావలి కాలేజి ఆంధ్రభాషోపన్యాసకులు శ్రీ తిమ్మల సత్యనారాయణ, చీరాల కాలేజి చరిత్రోపన్యాసకులు శ్రీ పింగళి వెంకటేశ్వర్లుగారలు ఉపన్యసించారు. సభాధ్యక్షులు శ్రీ నాయుడు మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధంగల సంఘములలో ఉపాధ్యాయులు చేరరాదని, దేశశ్రేయం లక్ష్యంగా వుంచుకొని పనిచేయవలెనని హితబోధ చేశారు. శ్రీ మారకరాజా కోటయ్య ఉపాధ్యాయ ఉద్యమాన్నిగూర్చి వివరించారు.

కొండపి సమితి అధ్యక్షుడు శ్రీ జి. పట్టాభిరామస్వామి చౌదరి ఆధ్వర్యంలో, శ్రీ యస్. వెంకటరమణయ్య పర్యవేక్షణలో వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగినవి. శ్రీ పింగళి వెంకన్న ప్రభృతుల "మోసగాళ్ల వెంకన్న", శ్రీ జి. కోటేశ్వరరావుప్రభృతుల "కృష్ణరాయబారం", శ్రీ మద్దాల వీరరాఘవులుగారి మాయల ఫకీరు పాత్ర రసజ్ఞుల ప్రశంసలను పొందినవి.

—ఓ. వి.

కొండపిని క్షామప్రాంతం క్రింద గుర్తింప చేయాలె

17 తేది కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు ప్రారంభోత్సవం గావించిన శాసనసభ్యుడు, పరిషత్తుఅధ్యక్షుడు శ్రీ చెంచురామానాయుడు గారికి, కొండపి పంచాయితీ సమితివారు ఒక విజ్ఞాపనపత్రమిస్తూ, కొండపిని క్షామ ప్రాంతం క్రింద ప్రభుత్వంచేత గుర్తింపచేయవలెనని, యీ ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సౌకర్యము, కొండపికి టెలిఫోను సౌకర్యము కలుగునట్లు ప్రయత్నించవలసిందిగా కోరారు. కొండపి-పాలేటిపాడు రోడ్డు దుస్థితిని వారి దృష్టికి దెచ్చి, అది బాగుపడుటకు సహాయపడవలసిందిగా కోరారు. శ్రీ చెంచురామానాయుడు గారు మాట్లాడుతూ, డాక్టర్ల కొరతవల్ల అనేకచోట్ల ఆరోగ్యకేంద్రాలు పనిచేయటం లేదని, ప్రభుత్వ నిర్బంధంతో గాక, స్వచ్ఛందంగానే గ్రామాలలో పనిచేయుటకు డాక్టర్లు ముందుకు రావలెననికోరారు. అభివృద్ధి కార్యక్రమం అమలులో ప్రజలు కొంత ఓర్పు వహించాలన్నారు.

డాక్టరు సి. లక్ష్మీనరసారెడ్డి, బి.డి.ఓ. యం. నరసింహారావు, చొడ్డసాటి వెంకటేశ్వర్లు, హైస్కూలు హెడ్మాస్టరు వి. భుజంగరావు గారలుకూడా ఉపన్యసించారు. సమితి అధ్యక్షుడు శ్రీ పట్టాభి వందనసమర్పణం చేశారు.

—ఓ. వి.

వింజమూరు త్రాగుడు

గత 30 తేది జరిగిన పంచాయితీ సమావేశంలో, యీ గ్రామంలో త్రాగుడు విపరీతంగావున్నదని, స్థానికపోలీస్ వల్ల యిది అదుపులో పెట్టబడటం గాకుండా, ప్రోత్సహింపబడుతున్నదేమో ననిపిస్తున్నదని, కొత్త డెక్కావైనందున గ్రామంలో శాంతిభద్రతలకు భంగకరమని గ్రామపెద్దలు ఆందోళన చెందుతున్నారని, యీ విషయంలో తగిన చర్య తీసుకోవలసిందిగా జిల్లా పోలీస్ సూపరింటెండెంటునుకోరుతూ శ్రీ బయ్యపురెడ్డి చినమాలకొండయ్య ప్రతిపాదించిన తీర్మానం ఆమోదింపబడినట్లు వ్రాస్తున్నారు.

త్రాగుడును అరికట్టడంలో అధికారయుతంగా పోలీస్ కెంత బాధ్యతున్నదో, పంచాయితీకి నైతికంగా అంతే బాధ్యతవున్నదనేది యీ పంచాయితీసభ్యులు గమనించవలెను. త్రాగుడునరికట్టుటలో తాము కంకణబద్ధులై ముందునిలబడి సహాకరిస్తే పోలీస్ పనిచేయక ఏమంటుంది?

దర్శిసమితి ఇంజంక్షన్

దర్శి సమితి అధ్యక్షుడు శ్రీ రావిపాటి మహానంద ప్లాకులో కంట్రాక్టరుకే కాంట్రాక్టు అతని ఎన్నిక చెల్లదని, అతనితో పోటీచేసి, 17 ఓట్ల తేడాతో ఓడిపోయిన శ్రీ పాట్లపల్లి ధర్మారావు గారు కనిగిరి మునసబు కోర్టులో దావావేయ్యడం, కోర్టు మహానంద సమితి సభ్యుడుగా, అధ్యక్షుడుగా వ్యవహరించకూడదని తాత్కాలిక ఇంజక్షను ఉత్తర్వివ్వడం, దానిపై మహానంద కావలి సబ్ కోర్టులో అప్పీలుచేయగా, కనిగిరి కోర్టు తాత్కాలిక ఉత్తర్వు ను తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగివుండెను. ఆ అప్పీలు విచారణ యిప్పుడు పూర్తికాగా, కనిగిరికోర్టు ఇంజంక్షన్ ఉత్తర్వును పూర్తిగా రద్దుచేస్తూ ఖర్చులతో డిక్రీయిస్తూ, కావలి సబ్ జడ్జీ గారిచే ఇటీవల తీర్పుచెప్పబడింది.

ధర్మారావు గారి అసలు దావా కనిగిరి కోర్టులో అట్లే వున్నది.

—ఓ. వి.



నాకు ఒకజోడు చెప్పులుచూడు — ఇంకా స్టాకు రాలేదుసార్!

పాలేరునుండి కాల్వత్రవ్వితేనే మోపాడు రైతులకు మోక్షం!

—— 0 ——

20 లక్షలు ఖర్చుబెడితే 10 వేల ఎకరాలు సుభిక్షం

దాదాపు నలభైసంవత్సరాలక్రింద నిర్మింపబడిన మోపాడుప్రాజెక్టు విఫలమయింది. దురదృష్టవశాత్తు స్వాతంత్ర్యానంతరం ఈ ప్రాజెక్టునుగురించి శ్రద్ధవహించినవారే లేరు. అందుకు ముఖ్యకారణం రాజకీయాలేనవచ్చు. ప్రకృతికల్గించిన సహజమైన అడ్డంకులకుతోడు ప్రస్తుత ప్రజాస్వామిక వ్యవస్థకులకు ఒక

శ్రీ పవని శ్రీధరరావు బి. ఏ.

ఉదాహరణగా నిలబడివున్నది మోపాడు ప్రాజెక్టు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం 1920–21 లో సుమారు ఇరవైలక్షలరూపాయల వ్యయంతో పూర్తయింది. అప్పట్లో ఈప్రాజెక్టు 12,500 ఎకరాల వరిసాగుకు నీరు సప్లైచేయగలదని అంచనావేశారు. నెల్లూరుజిల్లాలో నిరంతరం క్షామబాధకు గురిఅయ్యే కనిగిరి, ఉదయగిరి, కావలి తాలూకాలలోని మారుమూల ప్రాంతాలకు ఇరిగేషనువసతి కల్పించడానికై తలపెట్టబడిందీప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు మన్నేరుకు అడ్డంగా కనిగిరితాలూకాలోని మోపాడు గ్రామంవద్ద నిర్మింపబడియున్నది. పామూరు నుండి సింగరాయకొండకు పోయ్యేరోడ్డులో పామూరుకు సుమారు నాల్గు మైళ్లదూరములో వున్నదీప్రాజెక్టు.

ఈ ప్రాజెక్టును ప్రారంభంలో ఎస్టిమేటు వేసేటప్పుడే ఇంజనీర్లు పొరపాటుచేశారు. ఈ ప్రాజెక్టుయొక్క కాచ్ మెంట్ ఏరియా (Catchment area) 250 చ. మై. ఇది మన్నేరు తీసిక. ఈ మన్నేరుకు ఉత్తరంగా 14 మైళ్ల దూరంలో పాలేరు ప్రవహిస్తున్నది. మన్నేరు తీసికలో వర్షపాతం పాలేరు

—రెండవ 11.వ పేజీలో

పట్టినదల్లా బంగారు!

సిల్కు — పిల్లు

నేత — ఉల్లు

ఏదివట్టినా బంగారే! త్రోసివేయదగినది ఒక్కటిలేదు.

పెండ్లికార్యములకు ప్రత్యేకవస్త్రములు తెచ్చివుంచాము

దయచేసి ఒకసారి వచ్చిచూడండి

*** సిల్క్ ప్యాలెస్ ***

ట్రంకురోడ్డు — నెల్లూరు

నెల్లూరు వార్తలు
విమర్శకుడు

జిల్లా పరిషత్తులో వాకౌట్లు

నిర్వింఘ్నంగా, నిష్పక్షపాతంగా వుంటుండిన నెల్లూరు జిల్లా పరిషత్తు సమావేశాలు, ఇప్పటి అధ్యక్షుల ఎన్నికల అనంతరంతో, వాగ్వివాదాలతో పంచాయతీలుగా, [illegible] 24 తేది సమావేశం [illegible] [illegible]

సమావేశ ప్రారంభంలో, [illegible] ఒకగంటసేపు ప్రశ్నోత్తరాలకు సరిపోయింది. ఈ [illegible] వియాను[illegible]మీద కొంతసేపు [illegible] చర్చజరిగింది. [illegible] గ్రామాలలోని నాలుగు గ్రామాలకు (సిద్ధవరం, [illegible], కొండాయపాళెం, పాలకం [illegible]), [illegible] చేర్చుతూ చేబడిన అధికారం తీర్మానాన్ని వచ్చేనెలలో జరిగే సమితి ఎన్నికలద్వారా చేసే అనుచిత చర్యలని [illegible] [illegible] [illegible] వాకౌట్ చేశారు. [illegible] [illegible] [illegible] వాకౌట్ చేయగా, తీర్మానం ఏకగ్రీవంగా పాస్ అయింది.

పరిషత్తు ఆయవ్యయాలు, యితర తీర్మానాల వివరం మరువారం.

హర్షవర్ధనరావు వివాహం

ప్రముఖ క్రిమినల్ న్యాయవాది, సాహిత్య ప్రియుడు, రచయిత శ్రీ సంగం జానకిరామయ్య గారి పెద్ద కుమారుడు, గూడూరు అసిస్టెంటు కలెక్టరు [illegible] అయిన శ్రీ హర్షవర్ధనరావుకు; హైదరాబాదు న్యాయవాది శ్రీ [illegible] రావుగారి [illegible] సౌభాగ్యవతి [illegible] 18 తేది హైదరాబాదులో వివాహము జరిగింది.

క్షామ నివారణకు 10 లక్షలు

—జిల్లా పరిషత్తు విజ్ఞప్తి

24వ తేది జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో, జిల్లాలోని క్షామపరిస్థితిని ప్రభుత్వదృష్టికితెస్తూ, క్షామనివారణకు 10లక్షలు మంజూరు చేయవలసిందిగా కోరుతూ; కె. సి. కెనాలుగుండా తుంగభద్రనీరును పెన్నకు మరలించవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ తీర్మానించబడింది.

జిల్లా కలెక్టరు శ్రీ నటరాజన్‌గారు క్షామ నివారణకు మరొక 4 లక్షలు రివిన్యూబోర్డును కోరారట.

న్యాయవాది న్యాయవాదితో వివాహం జరిగి, న్యాయవాదికి న్యాయవాది అల్లుడు కావడం విశేషం. వధువుకూడా న్యాయవాదికావడంచే [illegible] న్యాయం నావుండేటట్లు [illegible] [illegible] అభినందనలు.

వింజమూరులో 58 మంది అరెస్టు

ఆగస్టు 15తేది వింజమూరులో [illegible] మాజీ అధ్యక్షుడు శ్రీ గంగం కృష్ణారెడ్డి, ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ టి. వలమారెడ్డి వర్గాలమధ్య జరిగిన కొట్లాటను, ఆ ందులో శ్రీమతి ధనిరెడ్డి చెన్నమ్మ మరణానికి [illegible] [illegible] చదివాము.—

తిరుగా 16తేది యిరువర్గాల కొట్లాటకు తలపడిన సందర్భంలో, గంగం కృష్ణారెడ్డి వర్గంగా 51మంది అరెస్టు గావించబడినట్లు తెలుస్తున్నది.

[illegible] అరెస్టయిన వారిలో యిరువురు స్త్రీలుకూడా వున్నారట.

నీటిమట్టం

నెల్లూరు ఆనకట్ట క్రింద	4. 7 అ.
సంగం ఆనకట్ట	—
నెల్లూరు చెరువు	11. 6 అ.
కనిగిరి రిజర్వాయరు	7. 1 అ.
సర్వేపల్లి ,,	2. 3 అ.

జాఫర్ సాహెబు కాల్వలో 51 అంగుళాల నీరు పారుతున్నది.

నెల్లూరు బజారు

[illegible]	పు 1-కి	390— 0—0
నెం॥ బియ్యం	166 శే॥	52— 8—0



'PYE'
RADIOS
Now
you can have
from
Radio House
(Opp: Gandhi Statue)
Trunk Road
NELLORE.

దీర్ఘరోగ వైద్యసలహా

పక్షవాతము, మోకాళ్లు, బొల్లి, మూర్ఛ, పిచ్చి, పురుషులకు సంబంధించిన అన్ని వ్యాధులు, క్యాన్సరు మొదలగు మహాభయంకరమైన కష్టసాధ్యములగు వ్యాధులు పూర్తిగా నిర్మూలించబడును. ప్రతినెల 1, 2, 16, 17 తేదీలలో నెల్లూరు ట్రంకురోడ్డులోని 'హోటల్—అజంతా'లో ఉ॥ 8-12, మ॥ 2-6 గం॥మధ్య చూపించుకోవలెను.

డాక్టర్. జి. రాధాకృష్ణమూర్తి,
దీర్ఘరోగాల స్పెషలిస్టు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 443 of 55. E. P. 74 of 59.

[illegible] —D. H.
[illegible] సుందరరామిరెడ్డి —J. D.

యీ కేసులో యీ క్రింద వివరించిన స్థిరాస్తి పై కోర్టువారి 5—9—60 తేదిన బహిరంగవేలం జరుగును.

ఆస్తివివరం:. నెల్లూరు రి॥ డి॥ ఇలాకా నెల్లూరు తా॥ [illegible] సబ్ రిజిస్ట్రారులో చేరిన [illegible] [illegible] [illegible] [illegible] యిల్లు - పెంకుటియిల్లు చతుర్సీమాలు:. [తూ] రాజవీధి [ద] రాజవీధి [ప] మిద్దె [illegible] యిల్లు, ఖాళీస్థలం [ఉ] కోటపల్లి చెంచురెడ్డి, [illegible] సుందరరామిరెడ్డి మిద్దె. ఈ చతుర్సీమాల లోని [illegible] [illegible] కట్టబడి మిద్దె - పెంకుటి యిల్లు ఈ యింటి వెనుక ముందు పెంకుటివసారాలు 4 అంకణములు, యీ యింటికి అమర్చిన తలుపులు, ద్వారబంధనములు, అలమరలు, కిటికీలు, మిద్దె యింటికి వేసియున్న [illegible], యింటిపైకప్పు, యింటి అడుగుస్థలం యిందుకు సంబంధించిన ఖాళీస్థలము మొత్తం 50 (యాభై) అంకణములు - యింటి దొడ్డిలోని [illegible] సుమారు రూ. 8000/- లు.

—పి రాఘవయ్య - వాదిఅడ్వకేటు

ప్రొద్దుటూరు డి॥ ము॥ కోర్టులో

S. C. 129 of 58 E. P. 481 of 59.

[illegible] పీరారెడ్డి ... —వాది.
(1) గంగసాని [illegible] వెంకటరెడ్డి వగైరాలు —ప్రతివాదులు.

యీ కేసులో 1వ గంగసాని [illegible] రెడ్డి [illegible] యీ క్రింద [illegible] ఆస్తి పై కోర్టువారి యెదుట 7—9—60 తేదిన పగలు 10 గంటలకు వేలము జరుగును.

ఆస్తివివరం:. [illegible] తా॥ [illegible] [illegible] [illegible] 11—33 [illegible] [illegible] రూ. 6—[illegible] [illegible] [illegible] భాగం [illegible].

—వి. కొండారెడ్డి - వాదిఅడ్వకేటు.

నెల్లూరుజిల్లాలో క్షామం

(3-వ పేజీ తరువాయి)

దాదాపు 30,000 ఎకరాలు; కనిగిరి, ఉదయగిరి, కావలి తాలూకాలలో మోపాడు ప్రాజెక్టు క్రింద 12,000 ఎకరాలు; కందుకూరు తాలూకాలో రాళ్ళపాడు ప్రాజెక్టు క్రింద 5000 ఎకరాలు; యింకా మధ్యతరగ ప్రాజెక్టులైన నక్కలగండి, పందువగండి, పాలేరు, ఉప్పుటేరు ప్రాజెక్టుల క్రింద 5000 లేక 6000 ఎకరాలలో వరి సాగుచేయబడుతున్నది. ఇవన్నీ స్థిరమైన నీటివసతి క్రింద లెక్క. కాని యీ దఫా వర్షాభావం వలనను, పైన పేర్కొన్న పెద్దనదులలో నీరు రానందువల్లను యీ సంవత్సరం వరి పైర్లు సాగుకాలేదు.

డెల్టా పరిస్థితి

పెన్నానది డెల్టాలోని కనిగిరి రిజర్వాయరు క్రిందికోవూరు తాలూకాలోని 1,25,000 ఎకరాలలో 25 వేల ఎకరాలలో మాత్రమే వరినాట్లు వేయబడ్డాయి. కనిగిరి రిజర్వాయరు నీటి మట్టం 7 అడుగులున్నది. అంటే రిజర్వాయరులో చుక్కనీరు లేదన్నమాట. వెల్లకైవల్ఫుకు తూర్పున పొత్తుగా సాగుబడి కానే లేదు. కోవూరు సమీపంలో నెల్లెపడిరిక ఛానెల్ క్రింద గాని, కొండాయపాలెం వద్దనుండి వెళ్ళే అల్లూరు కాల్వక్రింద గాని బాలవరకు నాట్లు జరుగనేలేదు. ఇక తూర్పు రిక ఛానెల్ క్రింద రాజుపాలెం పైభాగం లోనే కొంతవరకు నాట్లు వేశారు. కాని 25 వేల ఎకరాలలో వేసిన పైర్లలో సగానికి పైగా ఎండిపోయినవి. వారం పదిరోజులలో మిగతా పైర్లుకూడ ఎండిపోతాయి. పెన్నారిస్థాన్న కేసరి, ఏ డి టి III వరిపైర్లు చాల వరకు, మందు కొండలకు, వాతావరణవీచే వడగాలికి మాడిపోతున్నవి. అల్లూరు పదరిక ఛానెల్, ఈస్టరిక ఛానెల్ క్రింద క్రొత్తగా నాట్లువేయవద్దని పి. డబ్ల్యు. డి. అధికార్లు రైతులను హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

నెల్లూరుతాలూకాలో నెల్లూరుచెరువు, సర్వేపల్లి రిజర్వాయర్ క్రింద దాదాపు నాట్లు పూర్తయినట్లే. నెల్లూరు ఆనకట్టవద్ద పెన్న నుండి నీరుతీసుకపోయే జాఫర్ సాహెబ్ కాల్వ, సర్వేపల్లికాల్వక్రింద యింకా సగానికి పైగా నాట్లు వేయలేదు. నెల్లూరు తాలూకా అంతాకలసి నూటికి 50 వంతులు కూడా నాట్లుజరగలేదనే చెప్పాలి. ఏటికాల్వలకు నీరులేక, వేసినపైర్లన్నీ ఎండిపోతున్నవి. నారుమళ్లుకూడ మలమలమాడి పోతున్నవి.

మోపాడు, రాళ్ళపాడు ప్రాజెక్టుల్లో గాని యితర పెద్ద చెరువులక్రింద అసలు నాటే పోయలేదు. ఆ రిజర్వాయర్లలో చుక్కనీరు కూడ లేదట!

మెట్టతాలూకాలలో దుర్భిక్షం

డెల్టాప్రాంతంపరిస్థితి యిట్లుంటే, మెట్ట తాలూకాల పరిస్థితి మరీ ఘోరంగావుంది. మెట్టప్రాంతాలనుంచివచ్చే వార్తలు గాని, ఈ వారం మా విలేఖరి, ఆ ప్రాంతాల పంచాయతీసమితి అధ్యక్షులు, జిల్లాపరిషత్తుసభ్యులు, శాసనసభ్యులవద్ద సేకరించిన సమాచారాన్ని బట్టిచూస్తే మెట్టతాలూకాలలో దుర్భిక్షం యేర్పడిందనీ, నానాటికి పరిస్థితులు తీవ్రమౌతున్నవని స్పష్టమౌతున్నది. మెట్టపైర్లన్నీ మాడిపోయినవి. త్రాగడానికి నీరులేదు, పశువులకు గ్రాసంలేదు, ప్రజలు వేలసంఖ్యలో వలసపోతున్నారు.

వివిధ తాలూకాల పరిస్థితి

మాకందిన సమాచారాన్ని తాలూకాల వారీగా దిగువనయిస్తున్నాము:—

ఆత్మకూరు

ఈ సంవత్సరారంభంనుండి ఒక్క వర్షం కూడా పడలేదు. చెరువులక్రింద నీరులేక, వరి పైర్లు వేయలేదు. బావులక్రింద, ఆరుక, సజ్జ, జొన్నపైర్లు పెట్టబడినవికాని, బావులలో నీరు యింకిపోయి, మెట్టపైర్లుకూడా ఎండిపోయాయి. దేవరాయపల్లి, శేవూరు, చేజెర్ల, విరువూరు చెరువుల (పెన్నా కాల్వల ద్వారా నీరు వచ్చుటకు ఏర్పాటయ్యే చెరువులు) క్రింద నార్లుపోసి, నాట్లుజరిగినవికాని, వీటిలో నీరు లేనందున వేసినపైర్లుకూడా ఎండిపోతున్నవి. అనంతసాగరం, కలువాయి, కలువాయి చెరువులక్రింద ఏ పైరు పెట్టలేదు. వాసిలి, కోలగట్లవద్ద ఏటినుండి యింజన్లద్వారా నీరు పంపు చేసి, నాట్లువేశారుకాని, పెన్నలో నీరు కరవయ్యేప్పటికి, ఆ పైర్లుకూడా ఎండిపోతున్నవి. చిరమన ఫిర్కాలో వేసిన సజ్జ, జొన్న, ఆరుక పైర్లు ఎండిపోయాయి. బావుల్లో నీరు లేక మంచినీటికొరత యేర్పడింది. వ్యవసాయ కూలీలు, బీదరైతులు పస్తులుంటున్నారు.

ఉదయగిరి

ఒక్క సంవత్సరంగా తాలూకాలో వర్షాలు లేనేలేవు. చెరువులలో చుక్కనీరు లేదు. బావులక్రింద సజ్జ, జొన్న సాగుచేయబడినవికాని, అవికూడ ఎండిపోయాయి. మెట్ట పైర్లు అసలే వేయలేదు. బావులలో నీరు యింకిపోయి, త్రాగేందుకు మంచినీరు దొరకడంలేదు. బావులను పూడికతీసినా, జలపడడంలేదు. తాలూకాఅంతటా పస్తులు వస్తున్నారు. పనిపాటలులేక దాదాపు పది వేలమందికిపైగా కూలీలు, బీదరైతులు మద్రాసు, బెంగళూరు, గుంటూరు ప్రాంతాలకు వలసవెళ్లారు.

కావలి

రెండు నెలలుగా వర్షం పొత్తుగాలేదు. తాలూకాలో ఒక్క చెరువులోకూడ నీరు చుక్కలేదు. నాటు పోయనేలేదు. కావలి, జలదంకి, బ్రాహ్మణక్రాక, తాళ్లపాలెంవంటి పెద్దచెరువులుకూడ నీరు ఎండిపోయినవి. కావలిపట్టణంతోసహా తాలూకా అంతటా మంచినీటియెద్దడి యేర్పడింది. కొండాపురం, జలదంకి ఫిర్కాలలో వేసిన సజ్జ, ఆరుకపైర్లన్నీ ఎండిపోయినవి. త్రాగడానికి పశువులకుగాని, మనుష్యులకుగాని నీరులేదు. ఈ రెండు ఫిర్కాలనుండి రెండు వేలమందికి పైగా యిప్పటికే నాగార్జున సాగర్ ప్రాంతానికివలసపోయారనీ, ఇంకా పోతున్నారని ఆ ప్రాంతీయులు చెప్తున్నారు.

కనిగిరి

ఈ తాలూకాలో పశ్చిమ ప్రాంత పరిస్థితి నరకప్రాయంగావుంది. దగ్గుపాడుఫిర్కాలోను, పెద్దచెరువైన కాకిపూరం చెరువు క్రింద, పందువగండి ప్రాజెక్టుక్రింద గత రెండేళ్లుగా ఏపైరు సాగుబడికాలేదు. చిన్న చెరువులక్రింద సాగుబడికానేలేదు. కొన్ని చోట్ల బావులక్రింద సజ్జపైరు వేశారుకాని, బావులలో నీరుయింకిపోయినందున ఆపైరు కూడ ఎండిపోయింది. మంచినీటి ఎద్దడి చాల తీవ్రంగావుంది. ప్రజలు బురదనీరు త్రాగుతున్నారు. పశ్చిమప్రాంతంనుండి యిప్పటికే మూడు వేలమందివరకూ యితర ప్రాంతాలకు వలసవెళ్ళారు. తిండిగింజలు దొరకడంలేదు. పశువులు మేతలేక కృశించిపోయాయి. పరిస్థితి యిట్లానేవుంటే ఆకలిచావులు సంభవించినా ఆశ్చర్యంలేదని సమితి అధ్యక్షుడు శ్రీ పి. వెంకటరెడ్డిగారు చెప్తున్నారు. ఈ విషయం జిల్లా కలెక్టరుకుకూడా తెలియజేయబడిందట.

ఈ సంవత్సరం మొత్తంమీద పొత్తుగా నీరుప్రవహించలేదు. అందువల్ల కనిగిరి తాలూకాలోని మోపాడు ప్రాజెక్టుక్రిందగల 6 వేల ఎకరాలలో వరిపైర్లు పెట్టనేలేదు. దాదాపు 2 వేల ఎకరాలలో సజ్జపైరు పెట్టారుకాని, వర్షంలేక పైర్లన్నీ ఎండిపోయినవి. మెట్టపైర్లు ఆరుక, జొన్న, ఆముదాలు కొద్దిగావేశారు. అవికూడ ఎండిపోయాయి. యిప్పుడు వర్షంపడినా ఆపైర్లు బ్రతుకవట. పశువులకు మేతలేదు, ఎత్తుబడిపోతున్నవి. కనిగిరి, పామూరు ఫిర్కాలలో బావులుయింకిపోయి, మంచినీటిఎద్దడి ప్రారంభమైంది. కూలినాలిలోసం బీదరైతులు, వ్యవసాయ కూలీలు, గుంటూరు, కృష్ణాజిల్లాలకు వలస పోతున్నారని, వెంటనే కరువుపనులు ప్రారంభించకపోతే కాటకం ఏర్పడుతుందని ఆ ప్రాంతీయ జిల్లాపరిషత్ సభ్యుడు శ్రీ జి. నిరుపమేశ్వరరావు చెప్తున్నారు. కనిగిరి తాలూకాకు కరువుప్రమాదం ఏర్పడిందని కనిగిరి మండలకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వై. సంగయ్య వ్రాస్తున్నారు.

కందుకూరు

ఈ తాలూకా అంతటా ఆనావృష్టి ఏర్పడింది. తాలూకా మొత్తంమీద రాళ్ళపాడు రిజర్వాయర్ తోసహా ఒక్క చెరువులో కూడ చుక్కనీరులేదనీ, తాలూకాఅంతటా మంచినీటిఎద్దడి ఏర్పడిందనీ, సజ్జ, జొన్న, పెసలు, ఆముదాలు వగైరాపైర్లన్నీ ఎండిపోయినవని ఆ తాలూకా శాసనసభ్యుడు శ్రీ దివి కొండయ్య, కొండపి సమితి అధ్యక్షుడు శ్రీ జి. పట్టాభిరామస్వామిచౌదరి చెబుతున్నారు. కొండపిప్లాక ప్రాంతాన్ని క్షామప్రాంతంగా ప్రకటించవలెనని ప్రభుత్వాన్ని సమితి అధ్యక్షుడు కోరుతున్నారట. పశుగ్రాసానికి తీవ్రమైన కరువు ఏర్పడింది. మూడురూకల జొన్న చొప్ప రు. 4/-లకు అమ్ముతున్నదట. కందుకూరు గ్రామంలో 62 అడుగులలోతుకు వెళ్ళితేగాని త్రాగుటకు నీరు దొరకడంలేదు, అదీ బురదనీరు.

దర్శి, పొదిలి

రెండు నెలలుగా వర్షంలేదు. సజ్జ,జొన్న వంటి మెట్టపైర్లు వేశారట కాని మండుటెండలకు, వడగాలికి పైర్లన్నీ ఎండిపోయినవనీ, తాలూకాలో ఒక్క చెరువులోకూడా చుక్కనీరులేదనీ, బావులలో నీరుయింకిపోయి పశువులకు, మనుష్యులకు త్రాగడానికి నీరు లేకుండా పోయిందని ఆ తాలూకా శాసనసభ్యుడు శ్రీ దిరిశాల రమణారెడ్డి, దర్శిసమితి అధ్యక్షుడు శ్రీ రావిపాటి మహానంద చెబుతున్నారు. మనుష్యుల తిండితిప్పల విషయం కెట్లున్నా పశువుల మేతవిషయంలో మాదలే కున్నారట.

పొదిలి తాలూకా పరిస్థితికూడ యింతకు భిన్నంగా లేదట.

రాపూరు

చెరువులక్రింద నారు పోశారు. కాని అవన్నీ ఎండిపోయినవి. వాటిని బ్రతికించడానికి చాలా లక్రప్రయత్నిస్తున్నారు. కాని వంతవరకు ఆ ప్రయత్నం విఫలమైంది. వరిపైర్లు తాలూకాలో ఎక్కడా పెట్టలేదు. తాలూకాలో ఏ చెరువులోకూడ నీళ్ళులేవు. పోలుకారిలోవుకుంట రెండు నెలలుగా వర్షమే లేదు. వేసిన మెట్టపైర్లు, సజ్జపైర్లు కూడా ఎండిపోయినవి, పశువులకు మేతలేదు, త్రాగుటకు నీరులేదు. రాపూరు, గిద్దలూరు, పొదలకూరు ఫిర్కాలలో మేతలు గడించే పత్తాలు నిమ్మ, మందిరిమ్మ చెట్లు మలమల మాడిపోతున్నవనీ, రైతులు భయకంపితులై వున్నారనీ, త్రాగడానికి చాల గ్రామాలలో మంచినీరు లేదనీ, పరిస్థితులిట్లేవుంటే పశువులు తక్కువని పొదలకూరు సమితి అధ్యక్షుడు శ్రీ కాకాణి రమణారెడ్డి చెప్తున్నారు.

గూడూరు

ఇంతవరకు యీ తాలూకాలో పైర్లు పెట్టనేలేదు. బావులుండేచోట నార్లు పోశారుకాని నారు మాదిరి, ఎండిపోయి పనికిరాకుండా పోయినవనీ, స్వర్ణముఖీనదికి యీ సంవత్సరం చుక్కనీరు రాలేదనీ, కోట కాల్వలలో నీరు ఎండిపోయిందనీ, గూడూరు, వాకాడు, చిల్లకూరు, ఎరగాటిపల్లి, కురుగొండ, తూపిలిచెరువులలో పొత్తుగా నీర్చులేవనీ, పశువులకు త్రాగుటకు నీరులేదనీ, పశుగ్రాసానికి కొరత ఏర్పడిందనీ, డెల్టాప్రాంతంనుండి కోనాలు వందలకొలది బండ్లలో ఎండుగడ్డిని రైతులు తోలుకొని వస్తున్నారని జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి చెప్తున్నారు.

సూళ్లూరుపేట

సూళ్లూరుపేట తాలూకా పరిస్థితి మరీ ఘోరంగావుంది. పోయిన సంవత్సరమూ పంటలు సరిగా పండలేదు. ఇప్పటివరకు వర్షాలు కురవలేదు. ఎక్కడకూడా దుక్కులు ప్రారంభించలేదు. తాలూకాఅంతటా మంచి నీటికి ప్రజలు కటకటపడుతున్నారు. పశువుల విషయం చెప్పనవసరంలేదు. పశువులకుమేత లేక కృశించిపోతున్నవి. పశువులబాధ చూడలేక రైతులు కన్నీరు కారుస్తున్నారు. వ్యవసాయ కూలీలు పనిపాటలులేక, అలమటించిపోతున్నారు. వారం రోజులలో వర్షాలు కురవకపోతే కొన్ని గ్రామాల ప్రజలు యితర ప్రాంతాలకు వలసపోవుటకు సిద్ధంగా వున్నారు. మారిగేసక్కుపైన తాటికాయ కట్టట్లుగా, రివెన్యూ అధికారుల శిస్తుల, తక్కావి బుణాల వసూళ్ళు, జప్తులతో రైతులు భయకంపితులైనారు. ఇండియా వరి సూద్ధుకను సైనీయులు మట్టడించినట్లు సూళ్లూరుపేట తాలూకాకు అరవసోదరుల వలస ఎక్కువవుతున్నది — తమిళనాడు శ్రీ యాగంటి రామలింగంగారు వ్రాస్తున్నారు.

వార్తలు—వ్యాఖ్యలు

(2-వ పేజీ తరువాయి)

జరపాలనికోరుతూ పశ్చిమబెంగాలు ముఖ్యమంత్రి శ్రీ బి. సి. రాయ్ ప్రకటనచేయడం కేవలం అనుచితమైన విషయం. అస్సాంకాదు, దేశంలో అనేకచోట్ల భాషావివాదాలు, కల్లోలాలు జరగకపోలేదు. అస్సాంలోజరిగిన భాషావివాద సందర్భంలో బెంగాలీలకు కొన్ని కష్టనష్టాలు సంభవించి నంతమాత్రాన ప్యారంగ్రెస్సు కోర్సనమును ప. బెంగాలుప్రభుత్వం జరపకుండడం సహించరానివిషయం. ఇక్కడ న్యాయవిచారణ జరుగబోతున్న సమయంలో, శ్రీ బి. సి. రాయ్, తాకీపిర్యాది, సాక్షి, న్యాయమూర్తిగా వ్యవహరించడం సమంజసంగా లేదు. అస్సాంప్రభుత్వంమీద చర్యతీసుకో వలసింది కేంద్రప్రభుత్వమేగాని అస్సాంలో నివసిస్తున్న బెంగాలీల పక్షాన పట్టించి వహించవలసింది ఆ రాష్ట్రప్రభుత్వము కేంద్రప్రభుత్వమేగాని, బి. సి. రాయ్ ప్రత్యేకంగాత్రం కాజాలదు. బెంగాలు ముఖ్యమంత్రి ధోరణిని యింగితజ్ఞానమున్నవా రెవరూ సమర్థించలేరు.

For Latest News & National Views
Read
THE INDIAN EXPRESS
Vijayawada
Morning Edition
Daily from 10 a.m.
Agent: V. A. Narayaniah
489 Tobacco Gardens
Nellore

స్వతంత్ర భారత్ జిందాబాద్!
పల్లెపల్లెన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జిల్లాయందంతటా గల అనేక గ్రామాలలో, పట్టణాలలో స్వాతంత్ర్య దినోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మాకందినంతవరకు ఆ వివరాలను దిగువనిస్తున్నాము.

—సం. జ. రై.

గూడూరు

గూడూరు తాలూకా ఆఫీసులో, మునిసిపల్ కార్యాలయంలో, జిల్లాపరిషత్ హైస్కూలులో ఆగష్టు 15 తేదీన స్వాతంత్ర్యదినోత్సవములు జరిగాయి.

తాలూకాఫీసులో మైకాగనుల స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శ్రీ కె. రామకృష్ణారెడ్డి జాతీయపతాకమును ఎగురవేశారు. ఆ సందర్భంలో గవర్నమెంటు ప్లీడరు శ్రీ యస్. యస్. అయ్యర్ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతనుగురించి ఉపన్యసించారు. తహసీల్దార్ శ్రీ ఏ. సుబ్రహ్మణ్యం వందనసమర్పణం చేశారు. బడిపిల్లలకు మిఠాయి పంచబడింది.

మునిసిపల్ ఆఫీసులో ఛైర్మన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డి జాతీయపతాకము ఆవిష్కరించారు. శ్రీయుతులు గుర్రేటి సుబ్రహ్మణ్యం, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ చిట్టేటి చంగయ్య, శ్రీమతి అమరా లక్ష్మీకాంతమ్మ గారలుపన్యసించారు. కమీషనర్ శ్రీ జి. శేషేంద్రశర్మ ధన్యవాదములు తెల్పారు.

జిల్లాపరిషత్ హైస్కూలులో డాక్టర్ బి. కృష్ణస్వామి జాతీయపతాకము ప్రతిష్టించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ యస్. శంకరయ్య, ఉపాధ్యాయులు శ్రీయుతులు డి. రామకృష్ణయ్య, యస్. చంగయ్య గారలుపన్యసించారు.

వెంకటగిరి

వెంకటగిరి పట్టణ కాంగ్రెస్ యాజమాన్యమున స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరిగింది. 15 తేది తెల్లవారుఝామున రామభక్త అన్నదానసమాజమువారు, ట్రెయినింగ్ స్కూలు విద్యార్థులు నగరసంకీర్తనం చేశారు. జెండా చౌకువద్ద శ్రీ పి. రామకృష్ణయ్య జాతీయపతాకము ఎగురవేశారు. పురవీధులగుండా ఊరేగింపు జరిగింది. ఆ తర్వాత జెండా చౌకువద్ద ట్రెయినింగుస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ అబ్దుల్ రహమాన్ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ కె. యల్. నారాయణరావుగారు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను ప్రజల బాధ్యతలగురించి మాట్లాడారు. శ్రీ టి. తిరువెంగడం నాయుడు వందన సమర్పణం చేశారు.

సూళ్లూరుపేట

సూళ్లూరుపేటలో గూడ స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం గ్రామంలో ఊరేగింపు అనంతరం, తాలూకాఫీసులో జెండాప్రతిష్ఠాపన తాసిల్దార్ గారిచే జరుపబడింది. పెద్దలు కాఫీతో, పిల్లలు పెప్పరమెంట్లతో సత్కరించబడ్డారు.

ఆనాటి రాత్రి శ్రీ సర్వనారాయణ కళా సమితివారు '[illegible]' నాటకాన్ని ప్రదర్శించారు.

పొదలకూరు

పొదలకూరులో పంచాయతీసమితి అధ్వర్యాన, ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన స్వాతంత్ర్యోత్సవంలో సమితి అధ్యక్షులు శ్రీ కాకాణి రమణారెడ్డి జాతీయ పతాకము ఎగురవేశారు. ఆ సందర్భంలో శ్రీ కాకాణి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో స్వాతంత్ర్యదినోత్సవ ప్రాముఖ్యతనుగూర్చి పొదలకూరు సర్కిల్ యిన్స్పెక్టరు శ్రీ వెంగన్న, బి. డి. ఓ. శ్రీ జి. నారాయణస్వామి వివరించారు. ఉపాధ్యాయుడు శ్రీ సుబ్బారావు వందనము చెప్పారు.

ఉదయగిరి

పంచాయతీ సమితి అధ్వర్యాన ఉదయగిరిలో స్వాతంత్ర్యదినోత్సవం విజయవంతంగా జరిగింది. ప్రభాతభేరి, తహసీల్దారు శ్రీ టి. ఆదినారాయణయ్యచే జాతీయజెండాప్రతిష్ఠ, పిల్లలకు మిఠాయిపంపకం, విద్యార్థుల ఆటల పోటీలు జరిగాయి. ఆనాటి సాయంత్రం జిల్లాపరిషత్ స్కూలులో సమితి ప్రెసిడెంటు శ్రీ కె. వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పంచాయతీ అధ్యక్షుల శిక్షణాధికారి శ్రీ యం. రామస్వామిరెడ్డి ప్రభృతులు దేశాభ్యుదయంకృషి, ప్రజల బాధ్యతలగురించి ఉపన్యసించారు. నాటి రాత్రి ఉదయగిరి యువజనసంఘ సభ్యులు, బాలసంఘసభ్యులు వినోద ప్రదర్శనాలు గావించారు. ఆటల పోటీలలో విజయులకూ, వినోద ప్రదర్శనాలలో పాల్గొన్నవారికీ సమితి అధ్యక్షుడు బహుమతులు పంచారు. బి. డి. ఓ. శ్రీ పి. వి. సుబ్బయ్య వందనసమర్పణం చేశారు.

కొండపి

సమితి అధ్వర్యమున కొండపిలో స్వాతంత్ర్యదినోత్సవం సమితి కార్యాలయంలో జరుపబడింది. కొండపి పంచాయతీఅధ్యక్షులు శ్రీ రావెళ్ల వెంకయ్య జాతీయపతాకము ఎగురవేశారు. సమితి ఉద్యోగులు, స్వాతంత్ర్యదినంయొక్క, జాతీయపతాక ప్రాముఖ్యతనుగూర్చి వివరించారు. పాఠశాలల బాలబాలికలు జాతీయనాయకుల చిత్రపటాలను ఊరేగించారు. బాలబాలికలు ఆటలపోటీలలో పాల్గొన్నారు. వారికి మిఠాయి పంచబడింది.

జిల్లాపరిషత్ హైస్కూలు ఆవరణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక పోలీసుఉద్యోగులు పతాకవందనోత్సవంలో పాల్గొన్నారు.

మరుపూరు

రాపూరు తాలూకా మరుపూరు గ్రామంలో జరిగిన స్వాతంత్ర్యోత్సవదినం సందర్భంలో సమాజమందిరంవద్ద పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పల్లాల వెంకటరెడ్డి జాతీయపతాకము ఎగురవేశారు. 14 జతల ఎడ్లబళ్లతో జాతీయనాయకుల చిత్రపటములు ఊరేగింపబడినవి. పిల్లల ఆటలపోటీలు జరిగాయి. సాయంత్రం పొదలకూరు సమితిఅధ్యక్షుడు శ్రీ కాకాణి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో బి. డి. ఓ. శ్రీ నారాయణస్వామి, యస్. ఇ. ఓ. శ్రీ రామపిచ్చిరెడ్డి ప్రభృతులు, స్వాతంత్ర్యపూర్వం, స్వాతంత్ర్యానంతర పరిస్థితుల వివరించారు. ఆటలపోటీలలో గెలిచినవారికి పొదలకూరు ఆరోగ్యకేంద్ర డాక్టరు శ్రీ పి. వి. సుబ్బారెడ్డి బహుమతులుపంచారు. [illegible] వందన [illegible] ములు పంచిపెట్టారు. నాటకాది ప్రదర్శనాల [illegible] జరిగింది.

—ఏ. మస్తాన్ రెడ్డి

గూడలి

గూడూరు తాలూకా గూడలి గ్రామంలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంలో శ్రీ మువ్వల రాఘవయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. శ్రీ మాదవ సుబ్బయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ కె. వి. కృష్ణయ్య వందన సమర్పణం చేశారు.

—అకం వాసుదేవయ్య

అప్పారావుపాలెం

ఆత్మకూరు తాలూకా అప్పారావుపాలెం బేసిక్ పాఠశాలలో బస్తీపాడు వి. యల్. డబ్ల్యు. శ్రీ పి. రామమూర్తి జాతీయ పతాకము ఎగురవేశారు. సాయంకాలం పిల్లల ఆటల పోటీలు జరిగాయి. శ్రీ రామమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ కె. వెంకటసుబ్బయ్య, శ్రీ పి. కర్మయ్య, శ్రీ కామయ్యల్ మాట్లాడారు.

—కె. కృష్ణయ్య

నాగమాంబాపురం

స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ జి. సుందరం జెండా ఎగురవేయ్యగా సహోపాధ్యాయుడు శ్రీ వి. రమణయ్య ఉపన్యసించారు.

వరకవిపూడి

[illegible] సెంటరు ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవం జరిగింది. శ్రీ బేజాటి రాఘవరామిరెడ్డిగారు పతాకావిష్కరణ గావించగా, శ్రీ [illegible] చెంచుగోపాలరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగి శ్రీయుతులు కె. లింగరాజా, బేజాటి రాఘవరామరెడ్డి, మావూర్వారు గంగిరెడ్డి, పేర్నాటి గోపాలరెడ్డిగారలు ఉపన్యసించారు. [illegible] శ్రీ ఏ. కోటయ్య [illegible], గ్రామ సేవకుడు శ్రీ యమ్. యస్. శ్రీనివాసన్ ప్రజారంజక కార్యక్రమాలనుగూర్చి ఉపన్యసించారు. మిఠాయిపంపకంతో కార్యక్రమం తీయ్యగా ముగిసింది.

అక్బరాబాదు

పాఠశాలపిల్లలు స్వాతంత్ర్య [illegible] చక్కగా జరిపారు. ఉత్సవం జరిగింది. పంచాయతీ అధ్యక్షులు శ్రీ మాలెపాటి కొండయ్య పతాకావిష్కరణం గావించారు. శ్రీ యం. వి. రమణయ్య అధ్యక్షతన జరిగిన సభలో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యస్. స్వామియ్యా స్వాతంత్ర్య దినోత్సవం గురించి, ప్రజలబాధ్యతనుగురించి ప్రసంగించారు.

—యువజన సంఘం.

పోతేగుంట

పంచాయతీ అధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. గ్రామంలో పిల్లలు పెద్దలు కలసి ఉత్సవం జరిపారు. స్థానిక పాఠశాలలో శ్రీ కట్టా సీతారామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో, ప్రధానోపాధ్యాయుడు, డాక్టర్ టి. సుబ్బారావు గారలు ఉపన్యసించారు. బడి పిల్లలకు పలకలు బహూకరించబడ్డాయి.

—కల్యాణం వెంకటశేషయ్య.

—[illegible] 9 వ పేజీలో

నెల్లూరు సబుజడ్జిగారి కోర్టులో

S. Cs 289 of 56. E. P. 102 of 58.

[illegible] వెంకటసుబ్బయ్య —వాది.

(1) శీలం సుబ్బయ్యవగైరా—ప్రతివాదులు.

(1) యీ డిక్రీ బాకీకిగాను ప్రతివాదులకు హక్కుగల [illegible] ప్రకటన దాఖలా ఆత్మకూరు తాలూకా దేవరాయపల్లె దిట్టు 11 గ్రామంలో నె 156 రు పట్టా కోరుమాగాణి సర్వే నె 325/1 కు యః 2-97 ట్లలో వుత్తరం సంపుకు హద్దులు:- [తూ] చీమకుర్తి వెంకటసుబ్బయ్య వగైరాల భూమి [ద] సోమిశెట్టి సుబ్బయ్యభూమి [ప] పోతిల మునలయ్య - [illegible] పాపయ్యవగైరాలభూమి [ఉ] చీమకుర్తి సుబ్బమ్మ వగైరాలభూమి. యీ హద్దులలో యః 2-00 ట్లలో E. A. 19/59 రు, 16-3-60 తేది వుత్తర్వు ప్రకారం Claim allow కాబడినది యః 1-50 ట్లు పోను, మిగత యః 0-50 ట్లు క్రయం రూ. 750/- లు.

(2) నె. 147 రు పట్టా కోరు తీరవజాస్తి మాగాణి సర్వే నె. 491 రు యః 0-42 ట్లు క్రయం రూ. 600/- లు.

(3) యిదాం పట్టా నె 42 రు మెట్ట సర్వే నె 383 రు. యః 19-64 ట్లలో మధ్యప్రదేశమునకు హద్దులు:- [తూ] మహమ్మదీయుల స్మశానం కొంతవరకు. ఆమంచర్ల మల్లికార్జునయ్య భూమి [ద] పెన్నానది [ప] ఆవిటి పెంచలయ్య భూమి [ఉ] పారుదలకాలువ. యీ హద్దులలోని యః 2-50 ట్లలో సమిష్టిన సగం యః 1-25 ట్లు క్రయం రూ. 900/- లు.

యీ ఆస్తిని 29-8-60 తేది పైకోర్టువారి సమక్షములో యేలము చేయబడును.

-జి. వెంకయ్యనాయుడు-వాదిఅడ్వకేటు.

పిఠాపురం శర్మగారి
తేలుమందు (రిజిష్టర్డు)
15 నిమిషములలో గుణము -
24 బిళ్లల సీసా రూ. 1-50. ఖర్చులు వేరు.
తేలుమందుడిపో - తణుకు
పశ్చిమగోదావరిజిల్లా.

కుష్ఠు బొల్లి
సర్వ మేహ పొడలకు
గ్యారంటీ చికిత్స
శ్రీ కృష్ణాశ్రమం - (స్థాపితం 1920)
హెడ్ ఆఫీసు: గోపాలపురం, తూర్పు గోదావరిజిల్లా.
బ్రాంచి: కాపువీధి, నెల్లూరు

తాటిపర్తిలో 79 యిండ్లు దగ్ధం: 50 వేలు నష్టం

స్వాతంత్ర్య దినోత్సవంనాడు విమర్శనం కావలసిన తాటిపర్తి, 15 తేదీ, పెద్ద అగ్ని ప్రమాదంలో మునిగిపోయింది. ఆనాటి సాయంకాలం 5 గంటలకు అగ్నిప్రమాదం సంభవించి, 79 యిండ్లు పశువుల కొట్టములు కాలిపోయినవి. ఆస్తినష్టం 50 వేలుంటుందని అంచనా వేయబడింది.

16 తేది జాయింటు కలెక్టరు శ్రీ హాన్సేన్, పంచాయితీసమితి పాలకులు, ఆత్మకూరు తాసిల్దారు వగైరాలు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. సమితిఅధ్యక్షుడు శ్రీ కృష్ణారెడ్డి, బి. డి. ఓ. శ్రీ కామేశ్వరరావుగారలు 8 పుట్ల ధాన్యం వసూలుచేసి, ఆకలిలోవున్న అగ్ని బాధితులకు సహాయపడిరి. గ్రాంట్ల విషయమై తాసిల్దారు శ్రీ కృష్ణమూర్తి చర్యదీసుకుంటున్నారు.

సంగం కాపురస్తులు శ్రీ వెంకురెడ్డి, మస్తాపురం వాస్తవ్యులు శ్రీ బక్కా రమణారెడ్డి గారలు ప్రమాదానికి గురియైన కుటుంబాలకు కాటియాకులిచ్చి సాయపడ్డారు. ప్రభుత్వం కూడా కాటిచెట్లు, కాటాకు మంజూరు చేసింది. —ఓ. వి.

కొమ్మనేటూరు

గూడూరు — వెంకటగిరి మార్గంలోవున్న కొమ్మనేటూరు గ్రామంలో 14-వ తేది అర్ధరాత్రివేళ 10 పూరిండ్లు దగ్ధమై, రు. 14 వేల విలువగల ఆస్తినష్టమైనదని తెలుస్తున్నది. ఒక పూరింటిలోని చిమ్నీదీపమే, యీ అగ్ని ప్రమాదానికి కారణమట. సమాచారం అందిన వెంటనే గూడూరు ఫైర్ సర్వీస్ దళంవారు వెళ్ళి మంటలనార్పి, ఎక్కువనష్టం కలుగకుండా చేసారని తెలుస్తున్నది.

రంగనాయకులపేట

నెల్లూరు రంగనాయకులపేటలో ఏటిగట్టున వున్న 15 పూరిపాకలు యీ నెల 16 తేది మధ్యాహ్నం అగ్నిప్రమాదానికి గురైనవి. ఆస్తినష్టం రు. 150 లకు మించలేదని ఫైర్ సర్వీస్ వారి అంచనా.

◆ ◆ ◆

21 తేది మద్రాసు బస్టాండు సమీపంలో ఒక టీ పాక కాలిపోయి, రూ 200 లు నష్టమైందట.

స్వాతంత్ర్య దినం

(8-వ పేజీ తరువ)

నెల్లిపూడి

స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో గ్రామాధికారి శ్రీ కె. వెంకటసుబ్బారెడ్డి పతాకావిష్కరణం గావించారు. పంచాయితీ అధ్యక్షులు శ్రీ కోటారెడ్డి రంగారెడ్డి పిల్లలకు బహుమతులు పంచారు. —ఓ. వి.

తూర్పుపల్లె

ఆత్మకూరుతాలూకా పెళ్లేరు మజరా తూర్పుపల్లెలో స్థానిక పాఠశాలలో వయోజనవిద్యార్థిబృందం స్వాతంత్ర్యదినోత్సవాన్ని జరిపారు. శ్రీ టి. వెంకటప్పనాయుడు పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ బి. నారపరెడ్డి అధ్యక్షత వహించారు. పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడింది. —పి. వి. రమణారెడ్డి.

పెంటపాడు

గూడూరు తాలూకా పెంటపాడు గ్రామంలో పాఠశాల ఆవరణంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో శ్రీ శేషకొమ్మ అచ్యుతరావు పతాకావిష్కరణం గావించారు. పిల్లల ఆటలపోటీలు జరిగాయి. బడిపిల్లలకు పలకలు; పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు శ్రీ దువ్వూరు రమణారెడ్డి పంచారు. శ్రీ బి. వెంకటేశ్వర్లు వందన సమర్పణం చేశారు. —ఓ. వి.

ఇసుకపాళెం

స్థానిక పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో తెనుగు భాషారాధకులు శ్రీ వాకాటి పెంచలురెడ్డి పతాకమును ఆవిష్కరించారు. శ్రీ పల్లంరెడ్డి వెంకురెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో, శ్రీయుతులు దేవర్ల రాధాకృష్ణారెడ్డి, కోటారెడ్డి కృష్ణారెడ్డి, మల్లెంపాటి రమణారెడ్డిగారలు మాట్లాడారు. శ్రీ ఉచ్చూరు రమణారెడ్డి హిందీ గీతాన్ని పాడారు. —ఓ. వి.

దేపూరు

ఆత్మకూరు తాలూకా దేపూరులో స్వాతంత్ర్యోత్సవంనాడు పంచాయితీ అధ్యక్షులు శ్రీ కొల్లా సుబ్బరామానాయుడు పతాకావిష్కరణం గావించారు. గ్రామంలో ఉత్సవం జరిగింది. తర్వాత స్థానిక పాఠశాల ఆవరణంలో శ్రీ సుబ్బరామానాయుడు అధ్యక్షతన జరిగిన సభలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. చెంచయ్య మాట్లాడారు. —కొల్లా శ్రీనివాసులునాయుడు

సౌత్ ఆములూరు

పంచాయతీ అధ్యక్షులు శ్రీ నూతలపాటి సుందరరామానాయుడు పతాకావిష్కరణం గావించారు. గ్రామంలో ఉత్సవం జరిగింది. పిల్లలకు మిఠాయిపంచిపెట్టబడింది. —జి. గోపాల సుందరం.

పంచేడు

కోవూరు తాలూకా పంచేడు గ్రామ పాఠశాలలో జరిగిన సభలో సాంఘిక సంక్షేమ జిల్లా ఆర్గనైజరు కుమారి డి. సూర్యకాంతమ్మ బి. యస్‌సి. స్వాతంత్ర్య దినోత్సవం గురించి వివరించగా, బుచ్చిరెడ్డిపాళెం వ్యవసాయ డెమాన్‌స్ట్రేటర్ శ్రీ జి. వెంకటేశ్వరరెడ్డి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. అన్నారెడ్డిపాళెం ముఖ్యసేవిక శ్రీమతి జి. ఆనందవల్లి, శ్రీ మారా సుబ్బరామరెడ్డి ప్రభృతులుగూడా మాట్లాడారు. విద్యార్థులు "భారత స్వాతంత్ర్యం" బుర్రకథ చెప్పారు. పంచాయతీవారు, బాలబాలికలకు మధుర పదార్థాలు పంచిపెట్టారు. —ఓ. వి.

అన్నారెడ్డిపాళెం

సోషల్ వెల్ఫేర్ సెంటరులో, స్వాతంత్ర్య దినోత్సవంనాడు, పంచాయతీ అధ్యక్షుడు పతాకాన్ని ఆవిష్కరించారు. పిల్లలకు శ్రీ రామ దొరగారు మిఠాయిపంచారు. సాయంత్రం కాంగ్రెసు సేవకుడు శ్రీ సోమవరపు వెంకురెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో హెడ్మాస్టరు శ్రీ వై. వెంకటప్పయ్య నాయుడు, శ్రీమతులు కూరపాటి మంగతాయి, ముఖ్యసేవిక కుమారి సూర్యకాంతమ్మ గారలు మాట్లాడారు. నృత్యనాటికలు ప్రదర్శింపబడ్డాయి. శ్రీ బండా శంకరరెడ్డి బహుమతులు పంచారు. శ్రీ యం. రామానుజులు వందనసమర్పణం చేశారు. —సాంఘిక సంక్షేమ బృందము.

ఈదగాలి

నెల్లూరు తాలూకా ఈదగాలి పాఠశాల ఆవరణంలో స్వాతంత్ర్య దినోత్సవం, పతాకవందనం జరిగాయి. జాతీయ గీతాలాపనతో ఊరేగింపుకూడ జరిగింది. శ్రీ దువ్వూరు జయరామరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఏకోపాధ్యాయుడు శ్రీ వి. కృష్ణమూర్తిరావు మాట్లాడారు. —ఓ. వి.

కరటంపాడు

ఆత్మకూరు తాలూకా కరటంపాడులో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంలో శ్రీ పల్లథ నేని శంకరయ్యనాయుడుగారిచే పతాకావిష్కరణం, శ్రీ గుంటూరు కన్నయ్య నాయుడు అధ్యక్షతన సభజరిగినవి. —కె. శార్జి.

పామూరు

పామూరు హైస్కూలులో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. శ్రీయుతులు జిల్లా వెంకటేశ్వర్లు, జి. మాజరతుగారు మాట్లాడారు. సాయంత్రం అడ్వొకేట్ శ్రీ వెంకయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా విద్యాశాఖాధికారి సహాయోపాధ్యాయులు శ్రీ సి. నాగభూషణం మాట్లాడారు. సభాధ్యక్షులు విద్యార్థులకు హిందీ యోగ్యతాపత్రాలు బహూకరించారు. హెడ్మాస్టరు శ్రీ యం. సుబ్రహ్మణ్యం వందనసమర్పణం చేశారు. నాటి రాత్రి హరికథ చెప్పబడింది.

ఇందుకూరుపేట

గ్రామాభ్యుదయసంఘం ఆధ్వర్యాన జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భాన సంఘాధ్యక్షులు శ్రీ కూరపాటి సుబ్బారావు పతాకమును ఆవిష్కరించారు. ఇందుకూరుపేట సమితి ఉపాధ్యక్షులు శ్రీ సురపాటి సుబ్బరామరెడ్డి ఆనాటి మధ్యాహ్నం 1200 మందికి అన్నదానంచేశారు. రాత్రి శ్రీ సుబ్బరామరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు జె. సి. కొండయ్య, కె. రామారావు మాట్లాడారు. 'రుంపాసు' నాటిక ప్రదర్శింపబడింది. శ్రీ పోతూరు శ్రీరామమూర్తి వందన సమర్పణంచేశారు.

ఒకకాన్పులో ముగ్గురు ఆడపిల్లలు!

వెంకటగిరి తాలూకా గ్రామంలో వింత సంఘటన

వెంకటగిరి తాలూకా చిలమన్నారు గ్రామంలో వల్లూరు రమణమ్మ అను ముత్తరాసి కులస్తురాలు 3తేది ముగ్గురు ఆడపిల్లలను ప్రసవించినది. ముగ్గురు బిడ్డలు, తల్లి ఆరోగ్యంగా వున్నారు.

రమణమ్మ వయస్సు 32 సంవత్సరాలు. ఇది ఆరవకాన్పు. గత అయిదు కాన్పులకు సంబంధించి ఒక మగపిల్లవాడు, ముగ్గురు ఆడపిల్లలు వున్నారు. పాపం! వీరు పేదవారట. పట్టణాలలో కాగితంమీద కనపడే ప్రభుత్వ కుటుంబ నియంత్రణ కార్యక్రమం, గ్రామాలలో కార్యరూపం ధరిస్తే యిలాంటి వైపరీత్యాలకు అస్కారం లేకుండా పోతుంది.

ఖలేచోటు

నెల్లూరు

ఆంధ్రసభకు సమీపాన

* * * *

నెల్లూరుపట్టణము (తూర్పు) లోనం వారి ఆగ్రహారంలో, ఆంధ్రసభకు దక్షిణమున, మిక్కిలి ఆకర్షణీయమగు భూస్థలము, 133 అంకణములు, నాది, విక్రయింపబడును. అంతా ఒకరికేగాని లేక ఇరువురికి భాగాలుగా గాని విక్రయించబడును. ప్రహరీగోడలు, లోతల బావి గలవు. గాలి, నీటివసతులు సమృద్ధిగా నుండును.

కావలెనువారు ఈ క్రింద పేర్కొనబడినవారిని, త్వరలో, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంకాలము 8 గంటల వరకు కలిసికొనవచ్చును.

భైరవరసు హనుమంతరావు,

ధర్మకారాణా యానాదిబాలుర హాస్టలు

బృందావనం - నెల్లూరు, 12-8-60

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. P. No. 26 of 1960.

In the matter of the Succession Certificate with repaid to the properties of Katamreddi Lacharedd i, Katamreddi Seshamma & others —Petitioners.

యిందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా:- కాటంరెడ్డి లచ్చారెడ్డి చనిపోయినందున వారికి రావలసియుండు Life Insurance మొత్తం రూ. 3341-65 నయాపైసలు యీ నెంబరున పిటీషనర్లు రాబట్టుకొనే విషయములో యెవరికైనా ఆక్షేపణలు వున్నయెడల పైకోర్టువారియెదుట 10.9.60 తేదిన పగలు 11 గం॥కు హాజరై తెలుపుకొనవలయును. లేనియెడల మా పక్షోక్తముందు పుత్తరువులు కాబడును.

—కె వి. రమణారెడ్డి,

పిటీషనర్లు అడ్వకేటు.

నెల్లూరు సబ్ జడ్జి కోర్టులో

S. C. S. 57 of 58. E. A. 208 of 60.

శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు - సారా వెంకటచలం—పిటీషనరు.

శ్రీ జనార్ధనస్వామివారి దేవస్థానం ట్రస్టీ - రాయసం సుబ్బారాయుడు

—రెస్పాండెంటు.

ఆములు జరుపుకొనుటకుగా కావలి సబ్ కోర్టుకు యీ డిక్రీని పంపమని కోరుతూ దాఖలు చేసియున్న యీ దరఖాస్తు రెస్పాండెంటుకు నోటీసుకుగా 6-9-1960 తేదికి వాయిదా వేయబడియున్నది. ఆనాడు పగలు 11 గంటలకు రెస్పాండెంటు పై కోర్టుకు హాజరై తమకేమైన ఆక్షేపణలువున్న యెడల తెలుపుకొనవలయును.

—మేనకూరు ఆదిశేషారెడ్డి,

పిటీషనరు అడ్వకేటు.



వేలం నోటీసు!

* * *

నెల్లూరు సబు కోర్టులో

O. S. 50 of 1956, E. P. 89 of 1959.

నాగిశెట్టి సంబ్రతమ్మ —వాది.

నాగిశెట్టి వెంకటసుబ్బమ్మ వగైరాలు —ప్రతివాదులు.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 30–8–1960 తేది పగలు 10 గంటలనుండి పై కోర్టువారిచేత బహిరంగముగా వేలము వేయబడును.

— ఆస్తి షెడ్యూలు —

నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా నెల్లూరు సబ్ డిస్ట్రిక్టులో చేరిన నెల్లూరు టౌన్ అత్తిఫోటు అగ్రహారం వార్డు నెం 16 కు, డోర్ నెం 617 నంగల యిల్లు—ఖాళీస్థలంకు హద్దులు:- [తూ]ము వేణారు పేటకోర్టు [ద] యీ యింటి సోదరుడు శ్రీ ఎ. శేషుల రెడ్డి [ప] శ్రీ కాపురం రామారావుగారి ఇంటి వెంబడి యీ యింటి ప్రహారిగోడ [ఉ] R. క్రిష్ణమూర్తి, R. సీతారామయ్య, S. ఆదిలక్ష్మమ్మ వగైరాల యీ యింటి వెంబడి యీ యింటిగోడ. యీ హద్దులలోని 6 అంకణములు క్రింది భాగంలో వుండు 3 అంకణముల మిద్దె, యీ మిద్దెకుముందు మంగళూరు పెంకుతో కట్టిన 1 అంకణంవసారా యిందుకు సంబంధించిన ఖాళీస్థలం 4 అంకణములు, యింట్లకు అమర్చియుండు తలుపులు, ద్వారబంధనములు, కిటికీలు, అలమరలు, అనుభవస్థలము, హైకళ్ళు, దేశీలు వగైరాలు సర్వాధికారములు రూ. 5000/- లు.

—కూరపాటి వెంకటరత్నమునాయుడు, వాది అడ్వకేటు.

కొవ్వూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 215 of 58, E. P. 427 of 60.

మూరాకుల అప్పారావు —వాది.

(1) లంక లక్ష్మణస్వామి సా॥ తెలుకు (2) యీ. పాండురంగారావు (మై॥ గా॥) తండ్రి 1-వ ప్రతివాది —ప్రతివాదులు.

యీ కేసులో డిక్రీదారునిగాను జప్తు చేయబడిన ప్రతివాదుల తా॥ స్థిరాస్తి 30–8–60 తేదిన పై కోర్టువారి యెదుట పగలు 11 గం॥ లగాయతు వేలము వేయబడును.

— షెడ్యూలు —

(1) పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా అనంతపల్లి సబు డి॥ లో చేరిన అనంతపల్లి గ్రామంలోని ప్రతివాద్ల తాలూకు యీనాం మెంక రివిజన్ సర్వే నెం. 532 కు, యకరం 3–50 ట్లలో 1-వ ప్రతివాది తమ్ముని సగం పంతు యకరం 1–75 ట్లు (జాయింటు సగంగాక) ప్రతివాదుల తాలూకు జాయింటు సగంపంతు యకరం 1–75 ట్లు భూమిన్ని, నానావిధ ఫలవృక్షములు వగైరాలు సహా యీన్ను.

(2) డిటో డిటో యీనాం కల్లు రివిజన్ సర్వే నెం 652 కు యకరం 2–21 ట్లలో 1-వ ప్రతివాది తమ్ముడు తా॥ జాయింటు సగం పంతుగాక ప్రతివాదుల తా॥ జాయింటు సగంపంతు యకరం 1–10½ సెంటు భూమిన్ని - నానావిధ ఫలవృక్షములు వగైరాలు సహా.

—సి. హెచ్. యల్. వి. రమణరావు, వాది అడ్వకేటు.

పక్షవాతము - తిమ్మెర్లు - మధుమేహమునను

గ్యారంటీగ నెమ్మది చేయబడును. నాతో సంప్రదించండి.

వైద్య విశారద - కవిరాజ్:

కాకర్ల వెంకటప్పయ్య,

ఆయుర్వేద స్పెషలిస్టు

కాకర్లవారివీధి – నెల్లూరు

చిత్ర జగత్

"విమల"

"కథకు కళ్ళుతేవు..." అంటారు. ఆ కథకేకాదు. కళ్ళులేని కథలు నందర్భంగా వుండాలియిలా చదువైన నేలమీద పాఠీగా కొర్లి పోతాయి. కాని యీ "విమల" కథకు కాళ్ళున్నాయి. యీ కాళ్ళతో కొండల మీద, బండలమీద, నిండైన నదులమీద, మెండైన గుబురుపొదల్లో మూడుగంటల కాలం మళ్ళి తిరిగ్గుతుంది. పదిహేను వేలా చిల్లర మైళ్ళు—కాదు కాదు, (యీ చిత్రంలో మార్చేని చూస్తున్నంతసేపూ పదిహేను వేల మైళ్ళు కాలినడకన ప్రయాణం చేసిన శ్రమ, బాధ కలిగింది గాబట్టి, మైళ్ళు అనవలసి వచ్చింది)- పదిహేను వేలా చిల్లర అడుగులు నడిచిన నడచిన యీ కథ పేక్షకుడికి చాలా బడలిక కలుగ జేస్తుంది.

ఒక రాజును, కుట్రదారులు ఖూనీ చేసి, ఆ నేరం రాజు తమ్మునిపై త్రోసి, గద్దె రాజ్యాన్ని అపహరించే కథయిది. చివరకు నేరస్తుడెవడో తేలిపోతుంది. కథ ముగుస్తుంది. కాని రాజును ఖూనీచేసిన కుట్రదారులు యెటువంటి వీరులంటే తాటాకుచప్పుళ్ళకే బెదిరి పారిపోయే వారు. ఇలాంటి భీరువులను పట్టుకోడానికి యీ కథ యింతదూరం నడవడం వృథా!

చిత్రంలో "హీరో"పాత్ర చప్పగా వుంది. దీన్ని అంతకన్నా చప్పగా నటించాడు ఎన్. టి. రామారావు. ఆకారపుష్టి వుందిగాని, నటనాసౌష్టవము లోపించింది రామారావుగారిలో. గుమ్మడిపాత్ర అక్కడక్కడా కీలుబొమ్మల్లా, దారిలో బెట్టి పాత్ర మంగా నటించాడు. రాజనాలకు దోపిడి దొంగగా పెద్దపాత్రలేదు. వున్నంతలో చక్కని "విలన్" అనిపించాడు. హాస్యద్వయం రేలంగి, రమణారెడ్డి ప్రేక్షకుల బాధకు కొంత విముక్తి కలగజేశారు. సావిత్రి విమలగా, సంధ్య రాజ్యలక్ష్మిగా, కొంచం లావుగావున్నా, చూడ చక్కగావున్నారు. యిద్దరినటన రాణించింది. కోటపట్టాలలో వీరి సంభాషణలు వుత్తమస్థాయి నందుకున్నాయి.

చిత్రంలో ఇక ఏభాగంకూడా చెప్పుకో తగిందిగాలేదు. పాటలు ప్రేక్షకులపాలిటి కీటకాలుగావున్నాయి. నిష్పక్షికంగా చెప్పాలంటే పక్షిరాజావారి "విమల" చూడనివాడు ధన్యుడు.

సారథీ స్టూడియో

ఆంధ్రప్రదేశ్ రాజధానియైన హైదరాబాదు నగరంలో ప్రథమంగా స్టుడియో నిర్మించిన కీర్తి శ్రీ రామకృష్ణప్రసాదు గారికే దక్కింది. ఈ స్టుడియో బొంబాయి హిందీ నిర్మాతలనుకూడా యెక్కువగా ఆకర్షిస్తూ వుంది. ముఖ్యంగా యీ సంస్థ యీనాడు నవ్యపథంలో నవ్యంగా నడచిపోతూవుంది. ప్రతిచిత్రంలోనూ ఏదోకొందరు క్రొత్తవార్లకు అవకాశమివ్వాలనే ధ్యేయంతో యీ సంస్థని. ఈనాడు హిందీసినిమా రంగంలో తారాపథం అందుకున్న వహీదారహమాన్ సారధివారిచే కనుగొనబడింది! గిరిజ, ఆదోనిలక్ష్మి, రాజశ్రీ, హరినాథ్ మొదలగు క్రొత్త ముఖాలను తెరపై పరిచయం చేసింది ఈ సంస్థ. తమ రాబోవు చిత్రాలలో యింకా కొన్ని క్రొత్తముఖాలను చూపేందుకు, ఆమెచ్యూర్ నటులలోనుంచి ఏరుకొనేందుకు ఒక కమిటీని ఏర్పాటుచేసింది.

ఈ సంస్థ ఒక క్రొత్త టెక్నిషియన్ల కేకాదు, అన్ని శాఖలలోను క్రొత్తవాళ్ళను ప్రోత్సహిస్తూ వుంది. దర్శకులలో తాపీ చాణుక్య యిక్కడ పైకివచ్చినవాడు. ఒక్క "కులదైవం" చిత్ర దర్శకత్వంతోనే ఉత్తమ దర్శకుడనిపించుకున్న కె.బి.నాగభూషణం యిక్కడ శిక్షణపొందిన వాడే. నిపుణులప్పిన నిపుణులను వెలికితీసి మెరుగుపెట్టి లోకానికందించే ఏకైకసంస్థ యిది.

ఇంతవరకు తమ చిత్రాలలో చూపిన "టెక్నిక్"కంటె మేలురకంగా మరోవిధమైనది, తమ రాబోవుచిత్రాలలో చూపాలని, ఇప్పుడియో టెక్నీషియన్లు కృషి చేస్తున్నారట. అందుకు క్రొత్త టెక్నీషియన్లనుకూడా తీసుకుంటున్నారట.

ఇప్పటివరకు వీరు తెలుగు, తమిళ చిత్రాలనే నిర్మించారు. ఇక హిందీచిత్రాలుకూడా నిర్మిస్తారట. శ్రీ రామకృష్ణప్రసాద్ "ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ విద్యాసంస్థ"కు "ఛైర్మన్" కూడా. విద్యార్థులకు పనికొచ్చే చిన్న చిత్రాలు నిర్మించేందుకుకూడా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే యీ కోవకు చెందిన మూడు చిత్రాలు నిర్మించారు. వీటిని అన్ని స్కూళ్ళలోను ప్రదర్శించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈరకం చిత్రాలు తీయటం మన దేశంలో యిదే ప్రథమం.

కన్నకూతురు

శ్రీ నల్లపరెడ్డి గోపాలరెడ్డి (నల్లపరెడ్డి బ్రదర్స్) తమ రెండవచిత్రం 'కన్నకూతురు'ను 16 తేది సెన్సార్ పూర్తిచేసి, విడుదలకు సిద్ధంచేశారు. నాగేశ్వరరావు, అంజలి, దేవిక ముఖ్య ప్రధానభూమికలు నిర్వహించిన యీ చిత్రంలో, అమెరికా ఫ్రీస్టయిల్ కుస్తీలు ఒక ప్రత్యేకాకర్షణ. దారాసింగుకు—టి. ఎన్. బాలయ్యకు మధ్య జరిగిన కుస్తీపోటీ ప్రేక్షకులకు ఆనందం కల్గిస్తుంది. నారపరెడ్డి రచన, యోగానంద్ దర్శకత్వం, యస్. రంగారావు సంగీతం యీ చిత్రానికి లభించాయి. ఘంటసాల, మాధవపెద్ది, జిక్కీ, సుశీల, లీల, రాణి, వైదేహి వగైరాలు యీ చిత్రంలో నేపథ్యగాయకులు. గూడూరువాసి శ్రీ జె. మృత్యుంజయరెడ్డి యీ చిత్రంలో చంద్రుని నృత్యపు పాటను జిక్కీతో కలసి ద్యూయెట్ చక్కగా పాడారు.

— గోపాలరావు.

గూడూరు కౌన్సిల్లో రభస

(3వ పేజి తరువ)

దని, కమీషనరుమీద చర్యతీసుకునేట్లుంటే తమమీదకూడా తీసుకోవలసి వుంటుందని ఛైర్మన్ చెప్తున్నా వినిపోవడానికి యీ సమస్యకు సంబంధించిన వివరాలను సభ్యులు కుతూహలింపక పోవడమే కారణమని చెప్పవలసి వుంటుంది.

కర్నూలు మునిసిపాలిటీలో పనిచేస్తుండిన శ్రీ నారాయణరావు గారిని, 1958లో గూడూరు మునిసిపాలిటీ తన మెడికల్ స్కూలు హెడ్మాస్టరుగా తీసుకొచ్చుకున్నది. స్థానధనాన్ని దుర్వినియోగం చేశాడని, యితనిపై చిన్నచిన్న కారణాలపై ఆరోపణలురాగా, పాతకౌన్సిల్ వీటి విచారణకు ఒక కమిటీని నియమించి, ఈలోగా అతనిని సస్పెన్షన్ లో పెట్టాను అప్పటి కమీషనరు. ఇది జరిగింది 1959 ఏప్రెల్ లో. అతనిని సస్పెండు చేసేటప్పుడుగాని, ఆ తర్వాతగాని, అతనిమీద ఏచర్య జరిపాలన్నా అతని సర్వీసు దత్తం చేసిన కర్నూలు మునిసిపాలిటీ అనుమతిని పొందాలనేదిపయుగాని గమనించినట్లులేదు.

నారాయణరావుపై చర్యనుగూర్చి కమీషనరు, విద్యాశాఖ ప్రాంతీయ డైరెక్టరుకు వ్రాస్తూ, అతనిమీదవున్న ఆరోపణలు అతనిని ఉద్యోగంనుండి తొలగించ దగినంత తీవ్రమైనవి కావని వారు జవాబిచ్చారు. అతనిని హెడ్మాస్టరు పదవినుండి రివర్టుచేయ వచ్చునా అని జిల్లా విద్యాశాఖాధికారికి వ్రాశారుగాని, అతను బి.ఇడి. వుపాధ్యాయుడైనందున, మెడికల్ స్కూలులో బి.ఇడి. స్థానం మరొకటి లేనందున అతనిని రివర్టు చేయుటకు వీలులేదని వారు వ్రాశారు. 6–8–60 తేదిన జరిగిన మునిసిపల్ కౌన్సిల్, నారాయణరావు గారిని తిరుగా తీసుకోవలసిందిగా కర్నూలు మునిసిపాలిటీని కోరుతూ తీర్మానించింది. కాని అతనిని సస్పెన్షన్ లో పెట్టి, అతనిమీద ఆరోపణలు నిల్వలో వుంచినందువల్ల వారు తీసుకోరనే దృష్టితో, ఎట్లయినా నారాయణరావుగారిని యిచ్చటనుండి పంపివేసి, యీ వివాదానికి అంతం చేయాలనే వుద్దేశ్యంతో, ఆ నెలలో అతనిమీద వున్న సస్పెన్షన్ వుత్తరువును కమీషనరు రద్దుచేశారు. ఇంతలో ఆంధ్రప్రభుత్వ విద్యాశాఖ యీవిషయమై ఒకజాబు వ్రాస్తూ, యింతకాలం హెడ్మాస్టరును సస్పెన్షన్ లో పెట్టడం అనుచితమని, కమీషనర్ చర్యను గర్హిస్తూ, అతనిమీద చర్యతీసుకోవలసిందిగా కోరింది. దీనితర్వాత నారాయణరావు హెడ్మాస్టరుగా తిరుగా యీ నెల 22 తేది చార్జి తీసుకున్నాడు. అంతలో వైస్‌ఛైర్మన్ కౌన్సిల్ అత్యవసర సమావేశానికి నోటీసివ్వడం, 23 తేది సమావేశంజరిగి, పైవిధంగా తీర్మానించ బడడంజరిగింది.

ఈ సమస్యకు సంబంధించిన పై వివరాలన్నీ గమనించినట్లయితే పాత కౌన్సిల్ అతని మీద చర్యతీసుకోవడంలో గమనించవలసిన ప్రభుత్వ నిబంధనలు వగైరాలను గమనించకుండా తొందరపడిందని, కొత్త కమీషనరు అతని సస్పెన్షన్ రద్దుచేయడంలో ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా వ్యవహరించాడేగాని, కౌన్సిలును అగౌరవపరచలేదని తేలుతుంది. ఛైర్మన్ శ్రీ కోటారెడ్డిగారు వివరించినట్లు వైస్‌ఛైర్మన్ సభ్యులు సర్దుబాటు చేసుకోవలసింది. కమీషనర్ చర్యను అభిశంసించదమంటే, ఆ చర్యను ఆమోదించిన ఛైర్మన్‌ను అభిశంసించినట్లవుతుందనేది కూడా సభ్యులు గమనించి వుండవలసింది. ఏమైనా ఒక మెడికల్ స్కూలు హెడ్మాస్టరువంటి స్వల్ప విషయంపై యింత రభస జరగడం శోచనీయం. అంత వివాదానికి కారకుడైన హెడ్మాస్టరు యిక అక్కడుండడం అభిలషణీయంగాదు. ఛైర్మన్ శ్రీ కోటారెడ్డిగారు తన పలుకుబడిని వుపయోగించి, కర్నూలు మునిసిపాలిటీతో సంప్రదించి, అతనిని వారుతిరుగా తీసుకునేట్లు చేసి, యికముందైనా యీ వివాదం లేకుండా చూడడం బాగుంటుంది.

ఈ విషయంలో కౌన్సిలు సభ్యులు యింత పట్టుదల వహించడానికి కారణం, ప్రస్తుతం నారాయణరావుగారి స్థానంలో హెడ్మాస్టరుగా పనిచేస్తున్న శ్రీ చలపతిపట్లవున్న ప్రత్యేక సానుభూతేనని తెలుస్తున్నది. ఒక వ్యక్తిపట్ల సానుభూతివుంటే, అతనికి తమ పలుకుబడినుపయోగించి, మరొక వున్నతోద్యోగం యిప్పించవచ్చుగాని, వ్యక్తిగత విషయాలతో కౌన్సిలునందభస పుట్టించడం కౌన్సిలుకు, కౌన్సిలునకు ప్రతిష్ఠ చేటుకర్యము.

—— —యా. శి.

★ మోపాడు ప్రాజెక్టు ★

(5. వ పేజీతరువాయి)

బేసిన్‌లో వున్నట్లుగానే వుంటుందని లెక్క-వేశారు. అందువలన 250 చ. మై. మన్నేరు బేసిన్‌లోపడే వర్షపునీరువలన ప్రాజెక్టు 12,500 ఎకరాలకు నీరు సప్లైచేస్తుందని ఆశించారు. మన్నేరు బేసిన్ యిటు ఈశాన్యఋతు పవనాలకు అటు నైరుతిఋతు పవనాలకు అందనటువంటి ప్రదేశంలోనున్నది. అందువలన ఎల్లప్పుడూ యిచ్చట వర్షపాతంతక్కువ. పాలేరు బేసిన్‌లో కురిసినంత వర్షం మన్నేరు బేసిన్‌లో కురవదు. అందువలన ప్రాజెక్టు నిర్మించినప్పటినుంచి వర్షాభావంతో ప్రాజెక్టుఎప్పుడుగాని నిండటంలేదు. ప్రపంచమంతా అధికవర్షాలతో మునిగేటప్పుడు ఇక్కడ మామూలువర్షాలు కురుస్తాయి.

కాలక్రమేణా ఈ రిజర్వాయరు అనుకున్నంత ఆయకట్టుకు నీళ్లు సప్లైచేస్తుందనే ఆశ అధికారులకుఅడుగంటింది. ఫలితంగా 1937లో ఈప్రాజెక్టు ఆయకట్టును 6419 ఎకరాలకు తగ్గించింది ప్రభుత్వం. దరిమిలా ప్రభుత్వం ఈ ప్రాజెక్టు దిగువ భూములకు సప్లిమెంటల్ సప్లైచేయుటానికిగాను అధికాహారోత్పత్తి స్కీముక్రింద యుద్ధకాలంలో పిల్లాపేరుకు ఒక ఆనకట్టనిర్మించారు. ఆ ఆనకట్ట నుంచి ఒక కాలువ త్రవ్వి దానిద్వారా పిల్లాపేరునీరు మోపాటిమెయిన్‌ఛానలులోకి వచ్చేటట్లుచేశారు. పిల్లాపేరునీరు మోపాడు ప్రాజెక్టు ఆయకట్టులోచేరిన దిగువప్రాంతానైన ఇపకరామెట్ల, వలిగండ్ల, కొండాపురం చెరువులకు నీళ్ళు సప్లైచేస్తూ పేరుగా కాలవ ద్వారా పారుదలయ్యే యర్రబల్లె, చింతలదేవి, మర్రిగుంట, కొండాపురం పొలాలకు కూడా నీరు సప్లైచేయగలదు.

పిల్లాపేరు ఆనకట్ట నిర్మాణమయిన తర్వాత అధికాహారోత్పత్తి స్కీముక్రింద మోపాడుప్రాజెక్టు ఆయకట్టు ఎగువప్రాంతంలో సాగువిస్తీర్ణం ఎక్కువకావటం మొదలెట్టింది. మొత్తానికి ఈ ప్రాజెక్టుక్రింద సాగువిస్తీర్ణం ఇప్పుడు దాదాపు పదివేల ఎకరాలయింది. కాని నీటిసప్లైమాత్రం వర్షాభావం వలన నానాటికీ క్షీణిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత ఈ ప్రాజెక్టు Catchment area లో నున్న చంద్రశేఖరాపురం చెరువు పునర్నిర్మాణమువలన ప్రాజెక్టుకొచ్చే కాసిని నీళ్లుకూడా కరువైపోయినాయి.

మొత్తానికి ఈ ప్రాజెక్టును నమ్మి ఏ రైతు కూడా పైరు పెట్టడానికి వీలులేని పరిస్థితులేర్పడ్డాయి. ఇందుకు ముఖ్యమైన కారణం ప్రాజెక్టుయొక్క కాచ్‌మెంటు ఏరియాలో వర్షపాతం తక్కువ. ఇందుకు సప్లిమెంట్ చేసే నీళ్ల ఆధారమేదైనా వున్నదంటే ఒక్కపాలేరువున్నది. పాలేటి బేసిన్‌లో వర్షపాతం మన్నేరు బేసిన్‌లోకంటె చాలా ఎక్కువ. పైగా పాలేరు నీరు చాలాభాగం వృధాగా సముద్రం పాలవుతున్నది. కాబట్టి పాలేరుకు ఆనకట్ట నిర్మించి సుమారు 8 మైళ్ల పొడవు ఛానల్ గనుక తీసినట్లయితే పాలేటి నీళ్లు మన్నేరు బేసిన్‌లోకివచ్చి ప్రాజెక్టులోకి చేరుతాయి. ఇందుకు సుమారు 20 లక్షల రూపాయలకంటె ఎక్కువ ఖర్చు కాదు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుక్రింద 3 సంవత్సరాలకొకసారి మాత్రమే వరిపంట పండుతున్నది. మిగతా రెండుసంవత్సరాలు మెట్టపైర్లు వేసుకొని జీవిస్తున్నారు రైతులు. పాలేటి కాల్వ తీసినట్లయితే ప్రస్తుతం ప్రాజెక్టుక్రింద సాగవుతున్న పదివేల ఎకరాలు సుభిక్షంగా పంట పండగలవు. పైగా ఇందుకయ్యే ఖర్చు అభివృద్ధి పన్నుద్వారా ప్రభుత్వం రాబట్టుకొనవచ్చును. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టును గురించి ఆలోచించే వారేలేరు.

రాజకీయాల దుష్ప్రభావం

ఈ ప్రాజెక్టు ఆయకట్టులో 24 గ్రామాలున్నాయి. ఈ 24 గ్రామాలు కనిగిరి, ఉదయగిరి, కావలి తాలూకాలకు చెందినవి. మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందియున్నాయి ఈ గ్రామాలు. ప్రతితాలూకాకు మారుమూల ప్రాంతాలలో ఈ గ్రామాలున్నవి. అందువలన ఏ అసెంబ్లీ సభ్యునికి ఈ ప్రాజెక్టు అభివృద్ధిమీద ప్రత్యేక శ్రద్ధలేదు. పైగా రెండు పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించినవి ఈ 24 గ్రామాలు. ఫలితం ప్రాజెక్టు పరిస్థితి అయోమయావస్థలో పడింది. ఏదైనా ప్రాజెక్టు నీటి ఇబ్బంది వచ్చినా ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లు, ముగ్గురు తాసిల్దారులు, ప్రాజెక్టు ప్రాంతానికి సంబంధంలేని కందుకూరు హెడ్ క్వార్టర్సు గల్గిన అసిస్టెంటు ఇంజనీరు వస్తేగాని పనిజరగదు. అంటే నీళ్ల పంపకంలో తగాదా జరిగితే కనిగిరి, కావలి, ఉదయగిరి, కందుకూరు తిరిగితేగాని పరిష్కారం గాదు.

ఈ ప్రాజెక్టులో చేరిన గ్రామాలకు రోడ్డు సౌకర్యాలులేవు. విద్యుచ్ఛక్తిసౌకర్యం ఒక్క గ్రామానికికూడాలేదు. ఏ ఒక్క గ్రామంకూడా ప్లానువిరియాలో చేరలేదు. అంటే అన్నివిధాల నిర్లక్ష్యం చేయబడ్డది ప్రాజెక్టు. ప్రస్తుత ప్రభుత్వానికి కావలసినవి ఓట్లు. ఏ ప్రాంతంలో యెక్కువఓట్లు తక్కువ ఖర్చుతో వస్తాయో ఆ ప్రాంతాలకు జరిగిన అభివృద్ధి ఇలాంటి ఓట్లు చీలిన ప్రాంతంలో జరుగదు.

ఈ ప్రాజెక్టు దీనావస్థ నెల్లూరువచ్చినప్పుడు శ్రీ అల్లూరు సత్యనారాయణరాజు గారితో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి సమక్షంలో చెప్పుకున్నాము. ఇద్దరు నాయకులు ప్రాజెక్టువద్దకు వస్తామని మా సమస్య సానుభూతితో పరిశీలిస్తామని వాగ్దానంచేశారు. ప్రాజెక్టు రైతుల దురదృష్టంకొద్దీ ఏ. సి. గారి మంత్రిత్వం పోయింది. ప్రభుత్వం ఇంకటనైనా తగుపాటి శ్రద్ధ ఈ ప్రాజెక్టు యందు కనబరచి పాలేటికాల్వ స్కీము శాంక్షను చేయవలెనని ప్రార్థిస్తున్నాము.

పంచాంగం

భాద్రపదమాసము

వృష్టి

ఆగస్టు 30 తేదీ మొదలు సెప్టెంబరు 7 తేదీవరకు ఖండవృష్టియు, సెప్టెంబరు 8 తేది మొదలు 20 తేదీవరకు అతివృష్టియుండును.

పుబ్బకార్తె

ఆగస్టు 30 తేదీ సాయంత్రం గం. 4-30 నిముషములకు పుబ్బకార్తె మకరజలరాశిలో ప్రవేశం.

వర్షవిచారణ

వృష్టివిషయం పరిశీలన చేయగా సెప్టెంబరు 13 తేదీనుండి తీవ్రతరముగ వర్షించునని చెప్ప తగియున్నది.

ఆగస్టు తిథులు

27 శని	పంచమి	ప 2-17 గం.వ.
28 ఆది	షష్ఠి	ప 1-2 గం.వ.
29 సోమ	సప్తమి	ప 11-20 గం.వ.
30 మంగళ	అష్టమి	ప 9-20 గం.వ.
31 బుధ	నవమి	ఉ 6-55 గం.వ.
	దశమి	తె 4-24 గం.వ.

సెప్టెంబరు తిథులు

1 గురు	ఏకాదశి	రా 1-45 గం.వ.
2 శుక్ర	ద్వాదశి	రా 11-9 గం.వ.

పరా: ఆగస్టు 29, 31 తేదీలు ముహూర్త దినములు. భాద్రపదం 5 మంగళవారములు వచ్చుట అతిభయంకరముగా యుండును.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

నెల్లూర్లో యిల్లు ఏలం

★ ★ ★

నెల్లూరు సబ్ కోర్టులో

E. P. No. 152 of 1959.

S. C. S. No. 176 of 1959.

తేలాల కనకమ్మ ... —వాది.

(1) కోర్లా వెంకటరత్నం
(2) ఆ. సుబ్బరత్నమ్మ } —ప్రతివాదులు.

యీ క్రింది షెడ్యూలు దాఖలా ప్రతివాదుల తాలూకు స్థిరాస్థిని పైకోర్టువారి ఎదుట 12-9-60 తేదిన బహిరంగమైన యేలము వేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరు రి. డి. ఇలాకా నెల్లూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన నెల్లూరుటవును రంగనాయకుల పేటలో వార్డు నెం 8 రు, డోర్ నెం 69 రు గల ప్రతివాదుల తా॥ యిల్లు - ఖాళీస్థలము నకు హద్దులు:- [తూ] ఆనకట్టరోడ్డు [ద] దామవరపు రంగారెడ్డిగారి యింటికి ప్రతివాదుల ఇంటికీ మధ్యగల వుమ్మడిగోడలు [ప] పెన్నానదిపొర్లుకట్ట [ఉ] మోపూరు రంగయ్యనాయుడి భార్య బద్దికొల్లాణమ్మ యిల్లు, ఖాళీస్థలము. యీ హద్దులలోని 3½ అంకణముల మిద్దె, 5½ అంకణముల పెంకుటియిల్లు. యీ యిండ్లకు అమర్చిన దూలములు, దంతెలు, వాచములు, తలుపులు, ద్వారబంధనములు, కిటికీలు, అరమరలు, పైకప్పుసామానులు, రాతిగోడలు, అడుగుస్థలమున్ను. యీ యిండ్లకు సంబంధించిన ఖాళీస్థలము 21 అంకణములున్ను, ఇందులో ప్రతివాదులకు గల యావత్తు హక్కులున్ను, యీ ఆస్థిమీద వాదికి గల 30-12-54 తేదిగల రూ. 3000/- లు ఆదుమానపు అసలు ఫాయిదాలకున్ను, మునిసిపాలిటీకి వుండు పన్నుబాకీ రూ. 71-82 నయాపైసల బాకీలకు లోబడి క్రియం రూ. 3500/- లు.

—మామిడిపూడి రామకృష్ణయ్య,
వాది అడ్వొకేటు.

బాపట్ల సబార్డినేట్ జడ్జికోర్టులో

S. C. 156 of 59. E P 348 of 59.

పూటుకూరు లక్ష్మీకాంతమ్మ —వాది.

అలపాటి ఆదిశేషయ్యవగైరా —ప్రతివాదులు.

2-వ ప్రతివాది అలపాటి నాగేశ్వరరావు (గం(డ్రి ఆదిశేషయ్య) కు నోటీసు:.

యీ నెంబరువాది మీమీద జరుపుచున్న అసలులో మీకు సేల్‌నోటీసు యివ్వటానికి సబ్‌స్టిట్యూటెడ్ సర్వీస్ ద్వారానా - ఉత్తరువు చేయుటకు 16-9-60 తేదీ వాయిదా వేసినారు. ... మీకుగల ఆక్షేపణలు ... తెలియజేయవలెను.

—పూటుకూరి సంపత్‌కుమారగుప్త,
వాది అడ్వకేటు.

నెర్విటాల్

నరములబలహీనతకు-రక్తపుపోటుకు

బంగారము, మంచిముత్యములు మొదలగు విలువగల ధ్రవ్యములు కలిపి తయారుచేయబడినది. యిట్టి నరముల బలహీనతపైన పనిచేసి చక్కని దేహారోగ్యమొసంగును. నిద్రలేమి, నిస్సత్తువ, మలబద్ధకము, కాళ్లు తీపు, తలతిరుగుట, పాలుమాలిక, కాళ్ళు చేతులు మంటలు, తిమ్మిరులు, చెవిలో ధ్వని, పరిగాని ప్రకటించకుండుట, గుండెదడ, ధాతునష్టము మొదలగువాని వన్నిటిని నిర్మూలించి, మంచికాంతిని, మనోల్లాసమును కలిగించుటలో యింతకు మించిన ఔషధము మరొకటి లేదు.

8 ఔ॥ సీసా 5-75 న. పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్

విజయవాడ.

బ్రాంచి: రాజవీధి—నెల్లూరు

గూడూరుబ్రాంచి:- నాగపల్లి మెడికల్ స్టోర్సు

సిటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేత రక్త ప్రదరము - బహిష్టులు - ఋతు బద్ధము - నడుమునొప్పి - నిద్రలేకుండుట - బలహీనత - మున్నగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కు-గా పనిచేయును.

6 ఔన్సుల సీసా రూ. 2-50
12 ,, ,, 4-50

సి. ఆర్. గోపాల్,

ట్రంకురోడ్డు—నెల్లూరు

పసిరికలు -

- కామెర్లు

భయపడపనిలేదు

★

డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట — నెల్లూరు.

సంతృప్తిని సౌందర్యాన్నీ రెంటినీ ఇవ్వగలరు



గుండాల
వెంకట సుబ్బారెడ్డి అండ్ సన్సు
చిన్నబజారు—నెల్లూరు

ఇతర జిల్లాలు

(4వ పేజీ తరువాయి)

ఎక్కువైంది. ఏటి కాలువల్లో నీరు లేనందున చివరి పొలాలు కూడ పైర్లు ఎండిపోతున్నవి. ఎంతోమంది కాలువల క్రింద కూడ అనావృష్టి కారణంగా దుర్భిక్ష పరిస్థితి ఏర్పడినట్లున్నది. ఈ తాలూకాలో ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు లేనందున ఇప్పటికైన ఒకటి రెండు ఎకరాలలో మాత్రమే పునాసపైర్లు వేశారని; మెట్టగా పెసరపైర్లు వేయలేదని, వేసిన ఆ కొద్దిపాటి పునాసపైర్లుకూడ మండుటెండలకు మాడిపోతున్నవని, పైరులు నిష్ప్రయోజనమైపోయి వున్నాయని తెలుస్తున్నది.

గుంటూరు జిల్లా సత్తెనపల్లి, పల్నాడు తాలూకాలలోకూడ వర్షాభావంచే కాటక పరిస్థితులేర్పడినట్లు అచటనుంచి వచ్చినవార్తలవల్ల తెలుస్తున్నది. రోహిణీ కార్తెలో కురిసిన తొలకరివానలకు జొన్న, సజ్జ, కొఱ్ఱ, వేరుశనగ, ప్రత్తి, ఆముదాల పంటల విత్తనాలను రైతులు చల్లినారుగాని దరిమిలా వర్షం లేనందున ఆ పైర్లు పూర్తిగా ఎండిపోయినవని తెలుస్తున్నది. తిండిగింజలకు, పశుగ్రాసానికి రైతులు కటకట పడుచున్నారు. పల్నాడు తాలూకాలో వర్షాలు లేక వేసినపైర్లు మలమల మాడిపోతున్నవని, మార్చి నెలలో రు. 15 లు అమ్మిన బండిమేత యిప్పుడు రు. 85 లు అమ్ముతున్నదని, పశువులకు మేతలేక, పెరిగిపోతున్న ధరలకు తిండిగింజలు కొనలేక, చేతిలో డబ్బులేక, పల్లపు ప్రాంతాలకు ఆప్రాంత ప్రజలు వలసపోతున్నారట. మంగళగిరి ప్రాంతంలోకూడ వర్షాభావంవల్ల మెరకభూముల్లో వేసిన వేరుశనగపంట పూర్తిగా దెబ్బతిన్నదని, చిలుము, మిర్చి, పెసర, కంది, జొన్నపంటలు కూడ దెబ్బతినేమూచనలున్నవని తెలుస్తున్నది. వినుకొండ ప్రాంతంలో కూడ, నీటిపట్టు లేనికారణంగాను, వర్షాభావంవల్ల దాదాపు అరవైవేల ఎకరాలలో వేసిన పంటలు యిప్పుడు ఎండిపోయేస్థితిలో వున్నాయని తెలుస్తున్నది.

తిరుపతి యాత్రీకుల దురవస్థ

(4వ పేజీ తరువాయి)

యిచ్చే కొన్నిరూములు అపరిశుభ్రంగా, అసందరగా, దుర్గంధభూయిష్టంగావున్నవి. కొన్నిటికి కిటికీలుగూడా లేవు. పెద్దవారు, కలవారు, బడికలవారు, వినాపయాత్ర వచ్చేవారు, యితరజనులకు చేసేవారికి సకల సౌకర్యయుతమైన యింద్రభవనాలను యిచ్చి; పేదకొండలవానికట్ల మాఘభక్తితో ముడుపులర్పించిపోయే అమాయకులకు తగిన సౌకర్యాలు లేకుండా చూడడం, భక్తులలో ఎక్కువమంది ఆకాశంక్రింద వీధివీధులలో నివసించే పరిస్థితులు కల్పించడం న్యాయంగాదు. భక్తులు చెల్లించే ముడుపులతో పోలిస్తే, ఆ రూపంగావచ్చే ఆదాయం స్వల్పాతిస్వల్పం. అలాంటప్పుడు సౌకర్యాల విషయంలో అర్థికదులకు, పుదిలగదులకు [illegible] స్వామిగూడా సహించని విషయం. స్వామి కి సంవత్సరానికొస్తున్న కోట్లకొలది ఆదాయంతో పోల్చి చూస్తే, భక్తులకు కల్పించబడిన సౌకర్యాలు స్వల్పమని చెప్పకతప్పదు.

నైవేద్యపుటక, క్రింది వచ్చుటకు బస్సు సౌకర్యం విషయంలోగూడా యాత్రీకులు యిబ్బంది పడుతున్నారు. కూరగ [illegible] ఉదయం 5 గంటలకు బస్సు కు వేళ్ళి 2 గంటల నుండే క్యూలో నిల్చుని నిద్రపోతున్నారు. ఒకనిద్దురగా పోయే యాత్రీకులు, పెట్టేబేడలతో, క్యూలలో కాలక్షేపంచేయడం ఎట్లా సాధ్యపడుతుందో, అది ఎంత శ్రమతో, నష్టంతో కూడి వుంటుందో ఆలోచించవలెను. క్రొత్తమార్గాన్ని అన్వేషించేలోగా, బస్సులసంఖ్యను, ట్రిప్పులసంఖ్యను పెంచి, నేటి అసౌకర్యాన్ని కొంతవరకైనా తొలగించడం అవసరం.

భోజనం విషయంలో ఎగువతిరుపతిలోని క్యాంటీనుకంటే, ఎగువతిరుపతిలోని క్యాంటీను యాత్రీకులను అగచాట్లకు గురిచేస్తున్నది. స్వామిదర్శనం చేసుకొని ఒంటిగంటకు హోటల్‌కు చేరే యాత్రీకునికి, అక్కడు వంటలేని వడ్డిస్తే యెట్లావుంటుందో వూహించండి. ఒక పంక్తికి మరొక పంక్తికి రెండు గంటలు ఆలస్యమౌతున్నది. కారణం, ముందు వంట చేయకుండా, హోటల్‌కు వచ్చేవారినిచూచి ఎసరు పొయిమీద కెక్కించడమే దీనికి కారణమన్నారు. క్షుద్బాధతో అల్లాడే యాత్రీకుల ముఖ్యంగా పిల్లల, స్త్రీల, ఘోష చెప్పతరంగాదు. ఇది క్యాంటీను నిర్వాహకుల బాధ్యతారాహిత్యంతప్ప వేరుగాదు. ఇలాంటివైనా దేవాలయాధికార్లు పట్టించుకోకుండడం విచారకరం.

దిగువగాని, ఎగువగాని ప్రయివేటు లాడ్జీలు, హోటళ్ళులేవు; వున్నా తగిన భద్రత వుండదనేభయం యాత్రీకులకున్నది. అందువల్ల యెవరూ సత్రాలు, క్యాంటీనులు వదలి బయటకుపోరు. అలాంటప్పుడు దేవాలయాధికార్లు తగినసౌకర్యాలు కల్పించకుంటే, యాత్రీకులు యెన్ని యాతనలకు గురిగావలసి వుంటుందో ఆలోచించండి.

క్రిందివారిలో పక్షపాతము, వివక్షలున్నా, సమర్థుడైన శ్రీ అన్నారావుగారంటే భయమున్నది. దేవాలయపాలనలో, యాత్రీకులకు సౌకర్యాలు కల్పించడంలో వారు సాటిలేనివ్యక్తిగా పేరుదెచ్చుకున్నారు. కాని వున్న సౌకర్యాలు ఏమాత్రం చాలడంలేదు. భక్తులడబ్బును ముందు భక్తులసౌకర్యాలకు వెచ్చించి, ఆ తర్వాత తక్కినవిషయాలు చూడడం న్యాయం. భక్తులను దురవస్థలపాలుజేసి, యింకయెన్ని అభివృద్ధికార్యాలు చేసినా లోకం మెచ్చదు. యాత్రీకులలో ఎంతో అసంతృప్తి, ఆందోళన కనబడుతున్నది. గంటలపర్యంతం క్యూలలో కడిగాపులు కాచినందువల్ల కలిగే కాళ్ళనొప్పితో, విసుగుతో స్వామిమీద ధ్యానంగూడా సన్నగిల్లుతున్నదనే అభిప్రాయం ఏర్పడుతున్నది. భక్తులు సమర్పించేడబ్బు ఎక్కువగా యితరవిధంగా ఖర్చుపెట్టబడి, వారి సౌకర్యాల విషయంలో అనాదరదృష్టి ప్రదర్శించబడుతున్నదనే అభిప్రాయంగూడా ఏర్పడకపోవడంలేదు. అందువల్ల సౌకర్యాలను అధికంచేయడంలో, వున్న లోటుపాట్లను సవరించడంలో శ్రద్ధవహించవలసిందని; విలాసయాత్రీకులకు, అర్థచెల్లించేవారికి కల్గించే సౌకర్యాలను దేముని సేవించుటకు వచ్చే భక్తులకుగూడా కల్పించవలసిందని, శ్రీ అన్నారావుగారిని, దేవాలయ పాలకవర్గాన్ని కోరుతున్నాము.

—ఒక యాత్రికుడు

బలాబలాలు

(ముందటి పేజీ తరువాయి)

జిల్లా	[illegible]	[illegible]	ప్రతిపక్ష [illegible] అంచనా
చిత్తూరు	14	6	12
కడప	12	11	5
అనంతపురం	15	6	14
కర్నూలు	17	11	6
నెల్లూరు	20	4	17
గుంటూరు	26	13	18
కృష్ణ	17	10	14
ప. గోదావరి	17	10	7
తూ. గోదావరి	22	20	8
విశాఖ	20	16	17
శ్రీకాకుళం	20	19	17
హైదరాబాదు	7	3	5
జంటనగరాలు	13	5	7
ఖమ్మంమెట్టు	7	3	7
వరంగల్	12	9	5
నల్గొండ	12	7	7
మహబూబ్‌నగర్	15	8	8
కరీంనగర్	15	5	11
ఆదిలాబాద్	4	4	3
నిజామాబాద్	9	7	7
మెదక్	8	6	5

నర్సరావుపేట సబ్‌కోర్టులో

S. C. 135 of 55. E. P. 168 of 59.

కొండా వరదరాజులు ... —వాది.

యుసుఫ్ బేగ్ ... —ప్రతివాది.

యీ నెంబరులో ప్రతివాదికి నోటీసు నిమిత్తం 5-9-60 తేదికి వాయిదా వేసినారు. సదరు వాయిదాలోజా పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలను మనవిచేసుకోవలెను.

—ఎ. వెంకటలక్ష్మీనారాయణపంతులు,
వాది అడ్వకేటు.

ప్రకటన

రాపూరు తాలూకా, కలిచేడు గ్రామం పట్టా నెం. 48 రు, వల్లకమ్మరి యీనాం పురూరు యం 6—00 ట్లు మెట్టభూమిని నేను 1942 సంవత్సరంలో శ్రీ పొమ్మ వీరరాఘవయ్యగారివద్ద విక్రయించుకొని, అప్పటినుండి అనుభవించుకొనుచున్నాను. సదరు భూమిని శ్రీ పొమ్మ వీరరాఘవయ్యగారు ఈ మధ్య యితరులకు అమ్మజూపినట్లు తెలియవచ్చినది. సదరు భూమిని అమ్మటకు ఆయనకు ఏలాటి హక్కు లేదని, యితరులు కొనుగోలు చేసుకోవద్దని హెచ్చరించడ మయినది.

— షేక్ అబ్దుల్ ఖాదరుసాహెబు,
కలిచేడు.

ఒంగోలు డి॥ ము॥ కోర్టులో

స్మాల్ 9/1957 ఇ. పి. 675/1959.

బూర్లె వరలక్ష్మమ్మ —వాది.

వర్ధరాటి సుబ్బయ్య —ప్రతివాది.

గుంటూరు డిస్ట్రిక్టు అమ్మనబ్రోలు సబ్ రిజిస్ట్రారులో చేరిన చింతగుంటపల్లె గ్రామములో ప్రతివాది తాలూకు యీలము కావలసిన స్థిరాస్థి వివరము:- (1) స 83 రు పట్టా సర్వే స 185 రు యం 7-24 ట్లలో యం 0-80 ట్లున్ను స 144 రు పట్టా సర్వే స 182/2 రు యం 0-07 సెంట్లున్ను, కల్లం విశ్రమణస్థలం యం 0-87 ట్లకు హద్దులు:- [తూ] కర్ణం వెంకటసుబ్బయ్య భూమి [ద] కండ్లగుంట శేషయ్యభూమి [ప] గోరంట్ల శేషయ్యభూమి [ఉ] కర్ణం వెంకటేశ్వర్లు భూమి. యీ హద్దులలోని రు. 2-2-0 శిస్తుగల యం 0-87 ట్లు మెట్టకోరు భూమి పురూరు ప్రయం రూ. 1000/- లు. యీఆస్తి 5-9-60 తేదిన పగలు 11 గం॥కు పై కోర్టువారి యెదుట యీలము వేయబడును. ఖద్దరు హియరింగు 12-9-60 తేది.

-- యం. సదాశివరావు-వాదిప్లీడరు.



నిర్మల

స్పెషల్ కాఫీపొడి	పౌను 1-కి	రూ. 3—50
ప్లాంటేషన్ కాఫీపొడి	..	రూ. 3—25
హోటల్ బ్లెండెడ్	..	రూ. 3—00
స్పెషల్ వక్కపొడి	1 వీశ	రూ. 13—00

వేయించిన కాఫీగింజలు - పచ్చి కాఫీగింజలు - అన్నిరకముల ఫ్యాన్సీ సామానులు - సరసమైన ధరలకు దొరకును.

* వ్యాపారస్థులకు మంచి కమీషన్ ఇవ్వబడును *

నిర్మల కాఫీ వర్క్సు
ట్రంకురోడ్డు టెలిఫోన్ :: 280 నెల్లూరు

Edited, Printed and Published by N. Sree Ramamurthy of The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.